# తెలుగు రాష్ట్రాల ఐటి పితామహుడు మన చంద్రబాబు

## (20 ఏప్రిల్ "నారా చంద్రబాబు నాయుడు జన్మదినం" సందర్భంగా)

భారతదేశ రాజకీయ రణరంగంలో అలుపెరుగని బాటసారి, రాజకీయ చతురుడు, అత్యధిక కాలం పాటు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడిగా సేవలు అందించిన రైతు బిడ్డ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు. 20 ఏప్రిల్ 1950 రోజున ఏపీ రాష్ట్ర తిరుపతి సమీప చిన్న గ్రామం నారావారిపల్లిలో అమ్మనమ్మ-కార్జిన నాయుడు దంపతులకు జన్మించిన నారా చంద్రబాబు నాయుడు శేషాపురంలో ప్రాథమిక పాఠశాల, చంద్రగిరిలో ఉన్నత పాఠశాల, 1972లో శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల నుంచి బి ఏ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో ఎం ఏ పట్టా పొందారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లు 1970 దశకంలో కళాశాల విద్యార్థిగా నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకొని విద్యార్థి యూనియన్ లీడర్‌గా రుజువు చేసుకొని యూత్ కాంగ్రెస్ నాయకుడిగా రాజకీయరంగ ప్రవేశం చేశారు.

యువజన కాంగ్రెస్ నాయకుడు నారా:

1975 ఎమర్జన్సీ కాలంలో సంజయ్ గాంధీతో దగ్గరి సంబంధాలను కలిగి కాంగ్రెస్ ముఖ్య నాయకుల దృష్టిని ఆకర్షించారు. 1978 - 83 మధ్య కాంగ్రెస్ తరఫున చంద్రగిరి నుంచి ఏపీ అసెంబ్లీకి ఎన్నికైనారు. తర్వాత స్వల్ప కాలం పాటు రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థకు డైరెక్టర్‌గా, తర్వాత తన 28వ ఏటనే రాష్ట్ర సినిమాటోగ్రఫీ, సాంకేతిక విద్య, పశు సంవర్థకశాఖ, పాడి పరిశ్రమ, చిన్న తరహా నీటి పారుదలశాఖా మంత్రిగా పదవిని చేపట్టారు. నాడు సినిమాటోగ్రఫీ మంత్రిగా నాటి మేటి సినీ హీరో నందమూరి తారకరామారావు దృష్టిలో పడి 1981లో ఎన్ టి ఆర్ కుమార్తె భువనేశ్వరీని వివాహమాడారు.

తెలుగు దేశం పార్టీ నాయకుడిగా సేవలు:

ఆంధ్ర రాష్ట్రాన్ని ఏకపక్షంగా పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా 1982లో ఎన్‌టిఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ జోరులో 1983లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి ఎన్ టి ఆర్ తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడడం, ఆ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నారా ఓడిపోవడం జరిగింది. ఎన్ టి ఆర్ నాయకత్వంలో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీని వదిలి తెలుగు దేశం పార్టీలో చేరిపోయారు చంద్రబాబు. టిడిపీలో చేరిన నాయుడు త్వరగానే పార్టీ విధివిధానాల రూపకల్పనలో చురుకైన భూమికను నిర్వహిస్తూ పార్టీ తెర వెనుక సూపర్ పవర్ స్థాయికి ఎదిగి పోతూ 1985లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. 1984లో తెలుగుదేశం ప్రధాన నాయకులు నాదెండ్ల భాస్కర్ రావుతో చేతులు కలిపిన కాంగ్రెస్ ఎన్ టి ఆర్‌కు వ్యతిరేకంగా దొడ్డిదారిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ఈ సందర్భంలో నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ చతురతను ప్రదర్శించి 31 రోజుల్లో తిరిగి ఎన్ టి ఆర్ ప్రభుత్వాన్ని ఏర్పరచగలిగారు. 1989లో జరిగిన ఎన్నికల్లో బాబు ఎంఎల్‌ఏగా గెలిచినప్పటికీ మెజారిటీ సాధించని కారణంగా తెలుగు దేశం పార్టీ ప్రతిపక్షనాయకుడిగా నారా సేవలు అందించారు.

అత్యధిక కాలం పాటు ముఖ్యమంత్రిగా విశిష్ట సేవలు:

1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపీ గెలవడంతో ఎన్ టి ఆర్ తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. లక్ష్మి పార్వతిని ఎన్ టి ఆర్ వివాహమాడడం, పాలనలో ఆమె జోక్యం పెరగడంతో మామపై తిరుగుబాటు చేసి 1995లో మొదటి సారి సిఎంగా పదవి చేపట్టడంతో మొదలైన రాజకీయ చాతుర్యం దేశ రాజకీయాలలోనే సంచలనం కలిగించారు. 1995 - 2004 మధ్య 9 ఏండ్ల పాటు (1999 ఎన్నికల విజయం) ఉమ్మడి ఏపీకి సిఎంగా పని చేస్తూ హైదరాబాదులో ఐటీ రంగానికి పునాదులు వేయడం ప్రారంభించారు. నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, యూకె ఒకప్రధానాంశం టోనీ బ్లెయిర్‌లను హైదరాబాదుకు రప్పించిన సమావేశం ఏర్పాటు చేసి సంచలనం సృష్టించడా ప్రపంచ దృష్టిని సహితం ఆకర్షించగలిగారు. నాటి ఆంధ్రప్రదేశ్‌ను భారత దేశ సరి "కొత్త సమాచార-సాంకేతిక కేంద్రం"గా మార్చగలిగారు. "విజన్ 2020" పేరుతో తక్కువ ఖర్చుతో విద్య, వైద్యం, గ్రామీణ ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధిని పరుగులెత్తించగలిగారు. సాగుబడి లాభసాటి కాదనే నినాదంతో 2004 ఎన్నికల్లో రైతుల ఆక్రోశంతో ఘోరంగా ఓటమి చవి చూడడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో ఇతర పార్టీలతో కలిసి గెలిసి తొలి ఏపీ సిఎంగా పదవిని చేపట్టారు. 2019 ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన వై ఎస్ ఆర్ పార్టీ చేతుల్లో ఓటమి చవి చూసారు. ఇటీవల 2024లో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా, జనసేన కూటమితో టిడిపీ గెలిచి మరో మారు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసి రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులెత్తించే ప్రయత్నాలు చేస్తున్నారు.

నారా సి. నాయుడును వరించిన పురస్కారాలు, చుట్టు ముట్టిన వివాదాలు:

28వ ఏటనే శాసనసభ సభ్యుడిగా, మంత్రిగా పని చేసిన చంద్రుడు ఉమ్మడి ఏపీకి అత్యధిక కాలం సిఎంగా సేవలు అందించారు. విభజన తర్వాత ఏపీ తొలి సిఎంగా ఎన్నికై తనదైన పాలనను కొనసాగించగలిగారు. ఏపీ అసెంబ్లీ ప్రతి పక్షనాయకుడిగా పని చేసిన నాయుడు "సౌత్ ఏసియన్ ఆఫ్ ది ఇయర్", "ఐటి ఇండియన్ ఆఫ్ ది మిలినియం", "బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్", "సిఈఓ ఆఫ్ ఆంధ్రప్రదేశ్", "ఆదర్శ సిఎం", "ట్రాన్స్‌ఫర్మాటివ్ సిఎం" లాంటి పలు పురస్కారాలు/గుర్తింపులు పొందిన నారా చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో గాఢమైన విమర్శలు, వివాదాలను కూడా ఎదుర్కొన్నారు. ఓటుకు నోటు కేసు, టిటిడీ బోర్డు అవకతవకలు, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ లాంటి వివాదాలను ఎదుర్కొంటూనే, రెండు వారాల పాటు రిమాండ్ విధింపును సహితం అనుభవించారు. బాబుకు ఏకైక సంతానంగా నారా లోకేశ్ ప్రస్తుతం ఏపీ మంత్రిగా కొనసాగుతున్నారు.

1995-99, 1999-2004, 2014-19, 2024 నుంచి నేటి వరకు ముఖ్య మంత్రిగా విశిష్ట సేవలు అందించిన చంద్రబాబు, హైదరాబాదును సైబరాబాదుగా, భారత ఐటి హబ్‌గా మార్చడానికి ఆద్యుడిగా తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు. వయస్సుకు సంబంధించిన సమస్యలను అధిగమిస్తూ నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్ర స్థానంలో నిలుపడానికి భాజపాతో కలిసి పావులు కదుపుతూనే, అమరావతి కేంద్రంగా రాష్ట్ర సుస్థిరాభివృద్ధిని పరుగులు పెట్టించే విశ్వ ప్రయత్నాలను చేస్తున్నారు. నారా సి. నాయుడు తన లక్ష్యాలను అధిగమించడానికి అన్ని రకాలుగా సఫలం కావాలని కోరుకోవడం దేశ ప్రజలుగా మనందరి బాధ్యత.

హ్యాపీ బర్త్ డే నారా సి నాయుడు - హ్యాపీ రిటర్న్ ఆఫ్ ది డే !

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# విజయసాయి జాతకం మొత్తం బయటపెడతా - పెదవి విప్పిన కసిరెడ్డి

అమరావతి, ఏప్రిల్ 19:ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి ఎట్టకేలకు స్పందించారు. నాకు సంబంధం లేదు.. మద్యం కుంభకోణంతో తనకు ఎలాంటి సంబంధం లేదని రాజ్ కసిరెడ్డి తేల్చి చెప్పారు. ఈ మేరకు ఆయన ఒక ఆడియో టేప్ ను మీడియాకు విడుదల చేశారు. తనపై ఆరోపణలు చేసిన విజయసాయి రెడ్డిని బట్టేబాజ్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన న్యాయ పోరాటం పూర్తయిన తరువాత. విజయసాయి రెడ్డి చరిత్ర బయ టపెడతానని రాజ్ కసిరెడ్డి ప్రకటించారు. ఒకవైపు వాదన విని కథనాలు రాయొద్దంటూ మీడియాను కోరారు రాజ్. తనపై అసత్య కథనాలు సరికాదని విజ్ఞప్తి చేశారు. తాను ఇంటిలో లోని సమయం లో గత మార్చిలో సిట్ తనకు నోటీసు లిచ్చిందని వెల్లడించారు కసిరెడ్డి. ఎందుకు నోటీస్ లు ఇచ్చారు వివరణ కోరితే తన ఈ మేయిల్ కు మరో నోటీస్ పంపారని పేర్కొన్నారు.. లిక్కర్ స్కామ్ వ్యవహారంలో తనకు సిట్ బృందం ఇచ్చిన నోటీసులపై లీగల్‌గా పోరాడుతున్నానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. తనకు రెండుసార్లు నోటీసులు ఇచ్చారని ఆడియో మెసేజ్‌లో పేర్కొన్నారు. దీనిపై తాను కోర్టుకు వెళ్లగా నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారని కసిరెడ్డి పేర్కొన్నారు. తాను సిట్ విచారణకు సంపూర్ణంగా సహకరిస్తానని తెలిపారు.. ముందస్తు బెయిల్ పిటిషన్ పెండింగ్ లో ఉందని, దానిపై నిర్ణయం వచ్చిన అనంతరం సిట్ విచారణకు హాజరయ్యే అవకాశాలున్నాయన్నారు.

# బారువా తీరంలో తాబేళ్ల పండుగ ..కేంద్ర మంత్రి రామ్మోహన్ చేతుల మీదుగా ప్రారంభం



అమరావతి, ఏప్రిల్ 19: సర్దార్ గౌతు లచ్చన స్ఫూర్తితో బారువా బీచ్‌ను ప్రత్యేక చర్యలతో మరో గోవా తరహాలో టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దుతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలంలోని సుందర బారువ సాగర తీరంలో మే 2, 3 తేదీల నుంచి బీచ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బారువా తీరం ఒక అద్భుత వేడుకకు వేదిక కానుందని, ఇది రెండో గోవా రీతిలో తలపించేట్టుగా అన్ని రకాల హంగులతో అభివృద్ధి చేస్తామని అన్నారు. స్థానికుల సహకారంతో ప్లాస్టిక్ రహిత బీచ్‌గా తీర్చిదిద్ది, అన్ని రాష్ట్రాల ప్రజలకు గొప్ప పర్యాటక కేంద్రంగా బారువ సముద్రతీరాన్ని తీర్చిదిద్దటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

### ప్లాస్టిక్ రహితంగా చేస్తే మరింత అభివృద్ధి..

స్థానిక ప్రజలు ప్లాస్టిక్ రహిత బీచ్‌గా తీర్చిదిద్దినప్పుడే ఈ ప్రాంతానికి సీఎం చంద్రబాబుని తీసుకువచ్చి అన్ని విధాలుగా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి రామ్మోహన్ అన్నారు. ఉదయం ఒలివ్ రిడ్లీ తాబేలు ఉత్సవంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తాబేలు పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టి ప్రకృతి ప్రేమికులకు, పర్యావరణ కార్యకర్తలకు ప్రత్యేక అనుభూతిని పరిచయం చేశారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

### సాగర తీరంలో పండుగ సందడి

ఫ్రమ్ షోర్ టూ సీ ఏ జర్నీ టూ సెలెబ్రేట్ అనే స్ఫూర్తిదాయక నినాదంతో బీచ్ లోపల ఆటలు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతరించిపోతున్న ఒలివ్ రిడ్లీ తాబేళ్ల ప్రాముఖ్యతను ప్రజా ప్రతినిధులు అధికారులు వివరించారు. ఈ ఉత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని భావితరాలకు అందించే అడుగని జీవావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సంప్రదాయ పడవ పోటీల్లో లోకల్ మత్స్యకారులు నైపుణ్యాన్ని చాటుకున్నారు. బీచ్ వాలీబాల్ పోటీలు ఉత్సాహాన్ని నింపాయి. తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు తీరంలో ప్లాస్టిక్ కవర్లు, చెత్తను సేకరించి ప్లాస్టిక్ రహిత సముద్రతీరంగా తీర్చిదిద్దాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు.

# ఎలాన్ మస్క్‌తో చర్చల సందర్భంగా ద్వైపాక్షిక సాంకేతిక సహకారంలో అవకాశాలను పేర్కొన్న ప్రధాని

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:ఉమ్మడి ప్రయోజనాలున్న అనేక అంశాలపై ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు శ్రీ ఎలాన్ మస్క్‌తో నిర్మాణాత్మకంగా చర్చించారు. ఈ ఏడాది మొదట్లో వాషింగ్టన్ డీసీలో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలను ఈ సందర్భంగా మళ్లీ పరిశీలించారు. సాంకేతిక పురోగతి దిశగా ఉమ్మడి లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి సారించారు.

సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో భారత్, అమెరికా మధ్య సహకారానికి అపారమైన అవకాశాలున్నాయని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ రంగాలలో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడనికి భారత్ కట్టుబడి ఉందని శ్రీ మోదీ పునరుద్ఘాటించారు.

వాషింగ్టన్ డీసీలో జరిగిన మా సమావేశంలో చర్చించిన అంశాలు సహా వివిధ అంశాలు మా మధ్య చర్చకు వచ్చాయి. సాంకేతికత, ఆవిష్కరణల రంగాలలో సహకారం కోసం ఉన్న అపారమైన అవకాశాలపై మేం చర్చించాం. ఈ రంగాలలో అమెరికాతో భాగస్వామ్యాలను బలోపేతం చేసేందుకు భారత్ కట్టుబడి ఉంది."

# గనుల తవ్వకం పనుల్లో పేస్ట్ ఫిల్ టెక్నాలజీని ఉపయోగించనున్న బొగ్గు రంగ తొలి పీఎస్‌యూగా ఎస్ఈసీఎల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:దేశంలో బొగ్గు గని తవ్వకం పనుల్లో పేస్ట్ ఫిల్ టెక్నాలజీని ఉపయోగించనున్న మొట్టమొదటి ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)గా సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్) నిలిచిపోనుంది... దీర్ఘకాలం మనుగడలో ఉండే గనితవ్వకం పద్ధతులను, పర్యావరణానుకూల మైనింగు పద్ధతులను అనుసరించే దిశలో ఒక ప్రధానమైన అడుగు పడిందని కూడా ఇది సూచిస్తోంది.

భూగర్భ గనులలో తవ్వకం కార్యకలాపాల్లో ఈ వినూత్న సాంకేతికతను అమలు చేయడానికి టీఎంసీ మినరల్ రిసోర్సెస్ ప్రయివేట్ లిమిటెడ్‌తో ఎస్ఈసీఎల్ రూ.7,040 కోట్ల ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

ఈ ఒప్పందంలో భాగంగా, ఎస్ఈసీఎల్‌కు కోర్బా ప్రాంతంలో ఉన్న సింఘాలీ భూగర్భ గనిలో పేస్ట్ ఫిల్ టెక్నాలజీని ఉపయోగించి పెద్ద ఎత్తున బొగ్గును ఉత్పత్తి చేయనున్నారు. 25 సంవత్సరాల్లో, ఈ ప్రాజెక్టు దాదాపు 8.4 మిలియన్ (84.5 లక్షల) టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగలదని భావిస్తున్నారు.

ఏమిటి ఈ పేస్ట్ ఫిల్ టెక్నాలజీ...

భూగర్భ గని తవ్వకాల్లో 'పేస్ట్ ఫిల్లింగ్' ఒక ఆధునిక పద్ధతి. బయట భూములను సేకరించాల్సిన అవసరం లేదు. బొగ్గు నిలవలను వెలికితీసిన తరువాత, గని తవ్వకం కార్యకలాపాల కారణంగా ఏర్పడ్డ ఖాళీ స్థానాలను ఫ్లై యాష్ తో, ఓపెన్‌క్యాస్ట్ గనుల నుంచి తీసి పగలగొట్టిన ఓవర్‌బర్డెన్, సిమెంటు, నీళ్లు, కలిపి ఉంచే రసాయనిక పదార్థాలతో ప్రత్యేకంగా తయారు చేసిన పేస్టుతో నింపివేస్తారు. ఈ ప్రక్రియ భూమి కుంగిపోకుండా గని నిర్మాణక్రమాన్ని స్థిరపరుస్తుంది.

ప్రధానంగా, ఈ పేస్టు తయారీలో పారిశ్రామిక వ్యర్థాలను వినియోగిస్తారు కాబట్టి... దీంతో ఈ ప్రక్రియ పర్యావరణ దృష్ట్యా నిలకడగా ఉంటూ, వ్యర్థాల పునర్వినియోగానికి సైతం ప్రోత్సాహాన్నందిస్తుంది.

సింఘాలీ గని నేపథ్యం...

ఒక్కొక్క సంవత్సరంలోనూ 0.24 మిలియన్ టన్నుల ఉత్పాదక సామర్థ్యం ఉండేటట్లుగా సింఘాలీ భూగర్భ గనికి 1989లో ఆమోద ముద్ర వేశారు. 1993లో దీని నిర్వహణ కార్యకలాపాలను మొదలుపెట్టారు. ప్రస్తుతం, ఈ గనిలో జి-7 గ్రేడుకు చెందిన 84.5 మిలియన్ టన్నుల నాన్-కోకింగ్ బొగ్గు నిలవలున్నాయి. దీనిని బోర్డు, పిల్లర్ పద్ధతిని ఉపయోగించి అభివృద్ధి చేశారు. దీనిలో, భూమి లోపల చేపట్టే కార్యకలాపాల కోసం లోడ్ హాల్ డంపర్లను (ఎల్‌హెచ్‌డీలు), యూనివర్సల్ డ్రిల్లింగ్ యంత్రాలను (యూడీఎంలు) వాడారు.

ఏమైనా, గనికి పైభాగంలోని ఉపరితల ప్రాంతం దట్టమైన జన సాంద్రతను కలిగి ఉంది...దీనిలో పల్లెలు, హై-టెన్షన్ ఎలక్ట్రిసిటీ లైన్లు, ప్రజాపనుల విభాగం (పీడబ్ల్యూడీ) వేసిన ఒక రహదారి వంటివి నెలకొన్నాయి. దీంతో భద్రత, పర్యావరణ సంబంధిత అంశాలను దృష్టిలో పెట్టుకొంటే ఇక్కడ గుహల్లా తొలుచుకుంటూ ముందుకుపోయే సాంప్రదాయక పద్ధతులను అనుసరించడానికి కుదరదు.

సింఘాలీ గనికి ఒక కొత్త అవకాశం

పేస్ట్ ఫిల్ సాంకేతికతను తెర మీదకు తీసుకు రావడంతో, ఈ ప్రాంతంలో ఉపరితల మౌలిక సదుపాయాల జోలికి పోకుండా గనుల తవ్వకం కార్యకలాపాలను చేపట్టే సౌలభ్యం ఏర్పడుతోంది.

సింఘాలీలో ఈ సాంకేతికతను అమలుచేయడంలో విజయం చేజిక్కితే ఇవే తరహా భూ సంబంధ సమస్యలు నెలకొన్న ఇతర భూగర్భ గనులలో కూడా గని తవ్వకం కార్యకలాపాలను మళ్లీ మొదలుపెట్టేందుకు మార్గం సుగమం అవుతుందని ఆశిస్తున్నారు.

హరిత మైనింగు బాటలో వేస్తున్న ఓ అడుగు

మొత్తం రూ.7,040 కోట్ల పెట్టుబడితో, ఈ ప్రాజెక్టు భారత్‌లో పర్యావరణ హితకర గనితవ్వక సాంకేతికతలకు దన్నుగా నిలిచే ఒక ప్రధాన కార్యక్రమం కానుంది. పర్యావరణంపై ప్రసరించే ప్రభావాన్ని చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గించి వేస్తూనే బొగ్గు ఉత్పాదనను పెంచాలన్నది ఈ ప్రాజెక్టు ఉద్దేశం.

ఈ సందర్భంగా ఎస్ఈసీఎల్ సీఎండీ శ్రీ హరీశ్ దుహాన్ మాట్లాడుతూ, "పేస్ట్ ఫిల్ టెక్నాలజీ భూమి లోపల గనితవ్వక కార్యకలాపాల భవితను సురక్షితంగా నిలపడం ఒక్కటే కాకుండా, వినూత్న పర్యావరణానుకూల పరిష్కారాన్ని కూడా అందిస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్టు గ్రీన్ మైనింగు దిశలో ఒక ముఖ్యమైన అడుగు, అంతేకాదు...రాబోయే సంవత్సరాల్లో బొగ్గు పరిశ్రమకు ఈ ప్రాజెక్టు కొత్త రూపురేఖలను కూడా తీర్చిదిద్దనుంద"న్నారు.

# కర్నూలు క్యాన్సర్ ఆస్పత్రిలో అత్యాధునిక సేవలు.. మంత్రి సత్యకుమార్



కర్నూలు, ఏప్రిల్ 19: రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా కర్నూల్ క్యాన్సర్ హాస్పిటల్ లో అత్యాధునిక సేవలు ప్రజలకు అందుబాటులో తెచ్చినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. శనివారం కర్నూలు జిజిహెచ్ లో రూ.120కోట్లతో ఏర్పాటు చేసిన క్యాన్సర్ హాస్పిటల్ ను ఆయన పరిశీలించారు. హాస్పిటల్ తో పాటు అందులో రూ.20కోట్లతో ఏర్పాటు చేసిన పరికరాలు, వార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ? కర్నూలులో రూ.120కోట్లతో స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో అత్యధికంగా దాదాపు రెండు ఎకరాల్లో ఈ ఆసుపత్రి నిర్మించామని, ఏ ప్రభుత్వ ఆసుపత్రి లేని విధంగా కాన్సర్ ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. రూ.20కోట్ల విలువైన యంత్రాంగాలను ఇందులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.10కోట్ల మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేశామన్నారు.

ప్రపంచంలో అత్యంత సేవలను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. క్లిష్టమైన సర్జరీలు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఈసంవత్సరంలో రోజూ మార్పులు తీసుకొచ్చిన సిబ్బందిని మంత్రి అభినందించారు. అధునాతనమైన టెక్నాలజీతో సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 40శాతం ప్రభుత్వ డాక్టర్ల కొరత ఉందన్నారు. టీచింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల కొరత చాలా ఉందని పేర్కొన్నారు. 2018లో కేంద్ర ప్రభుత్వం రూ.120కోట్లను స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ కి విడుదల చేసింది. కానీ రాయలసీమను పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణ విషయంలో ఐదేళ్ళపాటు నిర్లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. వీటివల్ల క్యాన్సర్ రోగులకు సరైన సేవలు అందక ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తు చేశారు.

ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.45కోట్లతో టెండర్లు పెండింగ్ పనులను, యంత్రాలను కొనుగోలు పూర్తి చేసి మార్చి 4వ తేదీకి పూర్తి చేసి వైద్య సేవలు అందించామన్నారు. కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. 125 అడ్మినిస్ట్రేషన్ జరిగాయి, స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి రోగులు వస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, జాయింట్ కలెక్టర్ నవ్య, కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు సర్వజన వైద్యశాలలోని స్టేట్ క్యాన్సర్ ఇన్నిట్యూట్ లో ఏర్పాటు చేసిన లీనియర్ ఆక్సిలరేటర్, సి.టి.సిములేటర్ యంత్రాలు, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, మెడికల్ అంకాలజీ వార్డులను రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు.

# దయ, కారుణ్య భావనలను చాటే గుడ్ ఫ్రైడే: ప్రధాని

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:పవిత్ర గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసుక్రీస్తు త్యాగాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కొనియాడారు. దయ, కరుణ, దాతృత్వ భావాలను మన జీవితాల్లో పుణికిపుచ్చుకోవాలని ఈ పవిత్ర దినం మనకు గుర్తు చేస్తుందని వ్యాఖ్యానించారు.

"గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుందాం. దయ, కారుణ్య భావాలను స్వీకరించి, ఎల్లప్పుడూ విశాల హృదయంతో మెలిగేలా ఈ పవిత్ర దినం మనందరినీ ప్రేరేపిస్తుంది. శాంతి, ఐక్యతా స్ఫూర్తి ఎన్నటికీ నిలిచి ఉంటాయి." పవిత్ర గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసుక్రీస్తు త్యాగాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కొనియాడారు. దయ, కరుణ, దాతృత్వ భావాలను మన జీవితాల్లో పుణికిపుచ్చుకోవాలని ఈ పవిత్ర దినం మనకు గుర్తు చేస్తుందని వ్యాఖ్యానించారు."గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుందాం. దయ, కారుణ్య భావాలను స్వీకరించి, ఎల్లప్పుడూ విశాల హృదయంతో మెలిగేలా ఈ పవిత్ర దినం మనందరినీ ప్రేరేపిస్తుంది. శాంతి, ఐక్యతా స్ఫూర్తి ఎన్నటికీ నిలిచి ఉంటాయి."

# ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. తొలిసారి జైల్లో ఖైదీలకు సెక్స్ రూమ్స్

ఇటలీ ఏప్రిల్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే తొలిసారి జైల్లో ఖైదీలకు 'ఏకాంత గదుల'ను (రావలీ ఖీసీసీఎ) అందుబాటులోకి తెచ్చింది.

ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఖైదీలు ఈ గదుల్లో ఏకాంతంగా గడపొచ్చు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది.ఉత్తర ఇటలీలోని అస్టి కారాగారంలో ఉన్న ఓ ఖైదీ తాను మానసికంగా ఎంతో కుంగిపోయి ఉన్నానని, తన భార్యతో శారీరకంగా కలిసేందుకు అనుమతించాలంటూ కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే అతని పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో అతను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అక్కడ అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని న్యాయస్థానం తీర్పు చెప్పింది. వాటిని అడ్డుకోవాలని చూడొద్దని జైళ్ల శాఖను ఆదేశించింది. యూరోపియన్ దేశాల్లో చాలా వరకూ ఖైదీల కోసం ఏకాంత గదులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది.

కోర్టు తీర్పుతో ఆ దేశ న్యాయ మంత్రిత్వ శాఖ గత వారం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఖైదీలను తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు అనుమతించాలని పేర్కొంది. అంతేకాదు, సదరు గదిలో మంచం, టాయిలెట్ వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఖైదీలు తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలని పేర్కొంది.ఇటలీ వ్యాప్తంగా జైళ్లలో 62 వేల కంటే ఎక్కువ మంది ఖైదీలు ఉన్నారు. ఇది జైళ్ల సామర్థ్యం కంటే 21 శాతం ఎక్కువ. అంతేకాదు తరచూ ఖైదీలు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే పెరిగిపోయాయి. అందుకు మానసిక ఒత్తిడే కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైదీల మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో శుక్రవారం నుంచి ఖైదీల కోసం మొట్టమొదటి 'సెక్స్ రూమ్' ప్రారంభమైంది. సెంట్రల్ ఉంబ్రియా ప్రాంతంలోని జైలులో ఓ ఖైదీని అధికారులుఏ 'సెక్స్ రూమ్'కు అనుమతించారు. కాగా, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్ లాంటి యూరప్ దేశాల్లో ఖైదీల కోసం జైళ్లలో ఈ తరహా ఏర్పాట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి.

# స్మితా సభర్వాల్ vs తెలంగాణ ప్రభుత్వం.. మరో ట్వీట్ వైరల్

హయదేరాబాద్ ఏప్రిల్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఫేక్ ఫోటోను రీట్వీట్ చేసినందుకు ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సభర్వాల్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. తాజాగా ఈ నోటీసులపై ఆమె స్పందిస్తూ..పోలీసులకు తన స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలిపారు. "పోలీసులకు పూర్తిగా సహకరించా. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చా. నేను రీ పోస్టు చేసినట్లే 2 వేల మంది చేశారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్యలే ఉంటాయా?. అలా చేయకపోతే కొంతమందినే టార్గెట్ చేసినట్లు అవుతుంది. అప్పుడు చట్టం ముందు అందరూ సమానులే అన్న సూత్రం రాజీపడినట్లు అవుతుంది" అని ఎక్స్ లో పోస్ట్ పెట్టారు.కాగా, ఇటీవల కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను స్వాధీనం చేసుకోవాలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం.. అక్కడ ఉన్న చెట్లను జేసి బిలతో తొలిగించేందుకు ప్రయత్నించింది. దీంతో హెచ్ సియు విద్యార్థులు ఆందోళనకు దిగారు. చెట్లను తొలిగించడంతో అక్కడున్న జింకలు, నెమలిలు బయటకు వస్తున్నాయని..మరికొన్ని చనిపోతున్నాయని వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వ్యవహారం జాతీయ స్థాయిలో హాట్ టాపిక్ గా మారింది. అయితే, అవి నిజమైనవి కావని.. కొందరు కావాలనే ఏఐతో ఫేక్ ఫోటోలు, వీడియోలు తయారు చేసి సోషల్ మీడియాలో పెడుతున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఇదిలా వుంటే.. తాము ఈ వ్యవహారంలో తీర్పు ఇచ్చే వరకు కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వం చేపట్టిన అన్ని పనులు ఆపివేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే.

# మీరెన్ని కుట్రలు చేసినా వరంగల్లో సభ జరుగుతుంది

హైదరాబాద్ ఏప్రిల్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. చెన్నూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ రైటింగ్స్‌ను చెరిపేయడంపై ఆర్ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సూచన మేరకు మున్సిపల్ అధికారులు వాల్ రైటింగ్స్‌ను చెరిపేయడం సరికాదన్నారు. అధికారుల అత్యుత్సాహంపై ఆర్ఎస్పీ మండిపడ్డారు.కాంగి కాకుల్లారా.. మీరెన్ని కుట్రలు చేసినా, ఏప్రిల్ 27న మొత్తం తెలంగాణ వరంగల్లో ఉండబోతున్నది. ఆ రోజు మిగిలేది కేవలం రేవంత్ రెడ్డి ఆయన అసిస్టెంట్లు మాత్రమే. గాంధీ భవన్‌లో మా సభ లైవ్ చూస్తూ చక్కగా కాలక్షేపం చేసుకోండి అని ఆర్ఎస్పీ కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# కాలేజ్ భవనంపై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

సూర్యాపేట ఏప్రిల్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కాలేజ్ భవనంపై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదం సంఘటన సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకుంది. చిలుకూరు మండలం గేట్ ఇంజినీరింగ్ కాలేజ్ లో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన కృష్ణవేణి అనే విధ్యార్థిని బీటెక్ చదువుతోంది. శనివారం తెలవారుజామున కాలేజ్ భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అయితే, సూసైడ్ చేసుకునే ముందు..హాస్టల్ గదిలో తల్లితో కృష్ణవేణి ఉన్నట్లు తెలుస్తోంది. కాలేజ్ యాజమాన్య వేధింపులే ఆత్మహత్యకు కారణమా? లేక కుటుంబ కలహాలేమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పారిశ్రామిక వాడగా మడకశిర .. కూటమి ప్రభుత్వ మంత్రుల వెల్లడి

-విరివిగా విండ్ విద్యుత్ కేంద్రాలు
-ఇప్పటికే యుద్ధ మందుగుండు సామగ్రి తయారీ సంస్థ
-పరిశ్రమలకు నిరంతర, రైతులకు తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా

అమరావతి, ఏప్రిల్ 19::శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర ప్రాంతాన్ని పారిశ్రామికవాడగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పలువురు మంత్రులు పేర్కొన్నారు. కోస్తా ప్రాంతానికి దీటుగా శ్రీ సత్యసాయి జిల్లా నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం పెంచే విధంగా కృషి చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే పలు పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సహకారంతో కృషి చేస్తున్నామన్నారు. శుక్రవారం మడకశిరలో పలు విద్యుత్ సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడారు.

ముఖ్యంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో 2019- 24 వరకు అధికారంలో ఉన్న వైకాపా పాలన వలన అన్ని విధాలుగా నష్టం జరిగిందన్నారు. ముఖ్యంగా పారిశ్రామిక అభివృద్ధి అనేది లేకుండా పోయిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చి, అనంతరం తిరిగి వెనక్కు వెళ్లిన సంగతిని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అయితే 2024 ఎన్నికలలో విజయం సాధించి, రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం అధినేతగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టడంతో పారిశ్రామిక అభివృద్ధి తిరిగి గాడిన పెట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం అనేక పరిశ్రమల ఏర్పాటుకు ఆయా సంస్థలు ముందుకు రావడమే నిదర్శనం అన్నారు.



ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో మడకశిర ప్రాంతంలో యుద్ధ మందుగుండు సామాగ్రి అనగా తుపాకుల లో వాడే మందును తయారుచేసే పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా 2000 మెగావాట్ల విండ్ విద్యుత్ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలను ఆహ్వానించడం జరిగింది అన్నారు. ఇందుకు సంబంధించి నవయుగ సంస్థను సంప్రదించి చర్చించడం జరిగిందన్నారు. కాగా ఇప్పటికే జిల్లాలో ఈహెచ్ టి సబ్ స్టేషన్ లో 18, 33/11 సబ్ స్టేషన్ 145, 33 కెవి లీడర్స్ 121, 11 కెవి అగ్రికల్చరల్ ఫీడర్స్ 396, డిటిఆర్ ఎస్ 89,942, సుమారు ఒక లక్ష 43 వేల ఎనిమిది వందల తొంబై ఆరు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం పనిచేయడం ప్రారంభించామన్నారు. ఇంకా శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించి, హిందూపురం ధర్మవరం పెనుకొండ రాప్తాడు మడకశిర నియోజకవర్గం 11 కొత్త 33/11 కె.వి సబ్ స్టేషన్ల వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు.ఇంకా అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ కూడా చేపడుతున్నాం. 2024 25 సంవత్సరంలో 715 డిటిఆర్ఎస్ ఎరెక్ట్ చేశామన్నారు. ఆర్డీఎస్ఎస్ కింద ఓవర్ లోడ్ 33 కెవి లీడర్ బైబర్కేషన్, సగ్రేషన్ ఆఫ్ 11 కెవి ఫీడర్స్ వనులు చేస్తున్నామన్నారు. కాగా ఆర్డీఎస్ఎస్ 2 కింద 33/11 కెవి సబ్ స్టేషన్ 155 ప్రపోజ్ చేశామన్నారు. ×65 వేల గ్రూప్ టాకింగ్ సోలార్ కనెక్షన్లు? ఇదిలా ఉండగా 65 వేల రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము అన్నారు. పీఎం కోసం కింద ఈ జిల్లాలో 23 సబ్ స్టేషన్ లో పరిధిలో లీడర్ లెవెల్ సోలార్జేషన్ చేపడుతున్నామని మంత్రులు తెలిపారు. సమావేశంలో హిందూపురం ఎంపీ పార్థసారథి, మడచర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓ చిన్నారి కథ విని భావోద్వేగానికి లోనయిన మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్ధిపేట ఏప్రిల్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు.సిద్ధిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పట్నుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని.

నేను ఇప్పట్నుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది.ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు.అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మానాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల యొక్క విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు

# పిన్నాపురం ప్రాజెక్టు సైట్ ను పరిశీలించిన కేంద్రమంత్రి



కర్నూలు ఏప్రిల్ 19: కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలంలోని గని సోలార్ పార్క్ ను కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ ,పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ, రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషి సందర్శించారు. అనంతరం పిన్నాపురం ప్రాజెక్ట్ సైట్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన కేంద్ర మంత్రి. అంతకుముందు కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు కార్యాలయానికి వచ్చిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జ్యోషిని మంత్రిని సత్కరించారు.. వెంకటేశ్వర స్వామి ప్రతిమను జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా అనంతరం జిల్లాలోని పలు సమస్యలపై కేంద్ర మంత్రికి నాగరాజు వినతిపత్రం సమర్పించారు. కూటమి నేతల ఐక్యంగా ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి ఎంపికి సూచించారు.

# వైసిపి చేజారిన విశాఖ మేయర్ పీఠం..అవిశ్వాస తీర్మానంలో కూటమి ఘన విజయం

విశాఖపట్నం ఏప్రిల్ 19: వైజాగ్ మేయర్ పై కూటమి ప్రవేశ పెట్టిన అవిశ్వాసం తీర్మానం లో కూటమి విజయం సాధించింది.. మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్ గొలగాని హరివెంకటకుమారిపై కూటమి కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం నోటీస్ ఇవ్వడంతో శనివారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కూటమికి చెందిన 74 మంది సభ్యులు హాజరయ్యారు.. వైసిపి సభ్యులు ఈ సమావేశాన్ని బహిష్కరించారు. కాగా అవిశ్వాస తీర్మానం గెలవాలంటే 74 మంది సభ్యులు అవసరం కాగా, ఆ బలం కూటమికి ఉండటంతో ఈ తీర్మానంలో కూటమి విజయం సాధించింది.. దీంతో ప్రస్తుతం మేయర్ హరివెంకటకుమారి పదవిని పోగొట్టుకున్నారు..

అవిశ్వాస పరీక్ష ఇలా జరిగింది.

అవిశ్వాస తీర్మాన పరీక్షకు విశాఖ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు. విశాఖ ఇన్‌ఛార్జి కమిషనర్, కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలోకి ఇతరులను అనుమతించలేదు. కార్పొరేటర్లు హాల్‌లోకి రాగానే ఫోన్లు ఫ్లైట్ మోడ్‌లో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం 11 గంటలకు హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. విశ్వాస పరీక్షకు ఏర్పాట్లను ముందు నుంచీ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి హరేంధిరప్రసాద్ దగ్గరుండి పర్యవేక్షించారు. అవిశ్వాస తీర్మాన పరీక్ష నేపథ్యంలో జీవీఎంసీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు భద్రత కల్పించారు. పోలీసు కమిషనర్ శంఖ బత్ర బాగ్చి భద్రతా ఏర్పాట్లు చేశారు. పాస్ చూసి జీవీఎంసీ లోపలికి అనుమతించారు. జీవీఎంసీ సిబ్బందిని కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య నగరపాలక సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. జీవీఎంసీలో మొత్తం 98 మంది కార్పొరేటర్లు ఉండగా, 21వ డివిజన్ కార్పొరేటర్ వంశీకృష్ణ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. ఎక్స్ అఫీషియో సభ్యులు 16 మంది ఉండగా, 11 మంది కూటమి వైపే ఉన్నారు. వైసీపీకి నలుగురి బలం ఉంది. కార్పొరేటర్లు జనసేనకు 14 , బీజేపీకి ఇద్దరు, టీడీపీకి 48 మంది కలిసి మొత్తం 75 మంది వరకు సంఖ్యాబలం ఉండగా, సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు.

ఇక శిబిరాలకు స్వస్తి

మేయర్ పీఠంపై వారాల తరబడిహైటెన్షన్ కొనసాగింది. వైసీపీ, కూటమి నేతలు నువ్వా నేనా అన్నట్టు వ్యూహాలు రచించారు. అమలు చేశారు. ఈ పోటాపోటీ క్యాంపులతో పొలిటికల్ హీట్ పెరిగింది. ఇటు వైసీపీ, అటు కూటమి పెద్దలు తమ సభ్యులను విదేశాలకు తరలించారు. సంఖ్యాబలం బొటాబొటిగా ఉండటంతో ఎప్పుడు ఎవరు గోడ దూకుతారో అనే టెన్షన్ అన్నిపార్టీల్లో కంగారు పెట్టింది. తీరా అవిశ్వాస తీర్మానం సమాయానికి కూటమి పైచేయి సాధించింది. 74 మంది సభ్యుల ఓటింగ్‌తో.. మేయర్ సీటు నుంచి వైసీపీని తొలగించింది. ఇన్నాళ్లు మలేషియాలో ఉన్న కూటమి కార్పొరేటర్లు తీర్మానానికి ముందే విశాఖకు చేరుకున్నారు. వైసీపీ కార్పొరేటర్లు మాత్రం కేరళ, శ్రీలంకలోనే ఉండిపోయారు. అవిశ్వాస తీర్మానం నెగ్గేందుకు 74 మంది సభ్యుల మద్దతు అవసరం. వైసీపీకి 30 మంది కార్పొరేటర్ల మద్దతు మాత్రమే ఉంది. వైసీపీ నుంచి మరో ఇద్దరిని తీసుకొచ్చేందుకు కూటమి ప్రయత్నించింది. తమ కార్పొరేటర్లను టీడీపీ నేతలు బెదిరించారంటూ.. వైసీపీ ఓ వీడియో విడుదల చేసింది. కేరళలో తమ కార్పొరేటర్లు ఉన్న రిసార్ట్‌కు అర్ధరాత్రి టీడీపీ నేతలు వచ్చారంటూ.. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వీడియో విడుదల చేశారు. వైసీపీ విడుదల చేసిన వీడియోలో ఏపీ మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, వీఆర్డీయే చైర్మన్ కనిపించారు. ఎంత ప్రయత్నం చేసినా విశాఖ మేయర్ పీఠాన్ని వైసీపీ కాపాడుకోలేక పోయింది. అవిశ్వాస తీర్మానంపై కూటమి నెగ్గడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంబరాలు చేసుకుంటున్నాయి.

టీడీపీ గూటికి చేరిన వైసీపీ కౌన్సిలర్లు..

నాలుగేళ్ల కిందట జీవీఎంసీ ఎన్నికల్లో మొత్తం 98 వార్డులకు గాను వైసీపీ 58 వార్డులను గెలుచుకుంది. దీంతో 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరి వెంకట కుమారి మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఇండిపెండెంట్‌లుగా గెలిచిన నలుగురు, టీడీపీ నుంచి గెలిచిన ఒక్కరు కూడా వైసీపీలో చేరారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీ కార్పొరేటర్లలో చాలా మంది టీడీపీ, జనసేన గూటికి చేరిపోయారు. 19 మంది కార్పొరేటర్లు టీడీపీలో, 9 మంది జనసేనలోకి వెళ్లారు. అలాగే ఇండిపెండెంట్‌లు కూడా టీడీపీ, జనసేన పార్టీలోకి చేరిపోయారు. ఈ క్రమంలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తూ 58 మంది కార్పొరేటర్ల సంతకాలు చేసి గత నెల 21న జీవీఎంసీ ఇన్‌చార్జ్, కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. సంతకాల ధృవీకరణ కూడా జరిగిపోయింది. ఇక అనేక నాటకీయ పరిణామాల నేపథ్యంలో వైసీపీ కార్పొరేటర్లు .. అవిశ్వాస తీర్మానం విజయం తథ్యమని భావించి.. ముందస్తుగా కౌన్సిల్ భేటీకి బహిష్కరించారు.

# లీగల్ మెట్రాలజీ (సాధారణ) నియమాలు-2011 ప్రకారం వాహనాల వేగాన్ని అంచనా వేయడానికి రాడార్ పరికరాల నియమాలను ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:రహదార్ల భద్రతను బలోపేతం చేయడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలను సక్రమంగా అమలు చేయడం లక్ష్యంగా 'వాహనాల వేగాన్ని అంచనా వేయడానికి రాడార్ పరికరాల' కోసం వినియోగదారుల వ్యవహారాల శాఖ నియమాలను ప్రకటించింది. లీగల్ మెట్రాలజీ (సాధారణ) నియమాలు- 2011 ప్రకారం వీటిని రూపొందించారు. పరిశ్రమలు, ఆ నిబంధనలను అమలు చేసే సంస్థలకు తగినంత సమయాన్నిస్తూ.. ఈ ఏడాది జూలై 1 నుంచి ఈ నియమాలు అమల్లోకి వస్తాయి.

ఈ నియమాల ప్రకారం, అన్ని రాడార్ ఆధారిత వేగ అంచనా పరికరాలకు లీగల్ మెట్రాలజీ అధికారుల ధ్రువీకరణ తప్పనిసరి. ఆ పరికరాలు కచ్చితత్వంతో, ప్రామాణిక కొలతతో, చట్టబద్ధంగా ఉన్నాయని దీని ద్వారా స్పష్టమవుతుంది. అది పారదర్శకతను, ప్రజల్లో నమ్మకాన్ని, అమలులో సమగ్రతను పెంచుతుంది. ట్రాఫిక్ వేగాన్ని పర్యవేక్షించడం, ప్రమాదాల నివారణ, రోడ్ల పాడవడాన్ని తగ్గించడం వంటి అంశాల్లో ధ్రువీకృత రాడార్ వ్యస్థలు కీలకమైనవి.

అంతర్జాతీయంగా ప్రామాణికమైన ఓఐఎంఎల్ ఆర్ 91 ప్రాతిపదికగా సాంకేతిక సలహాలనందించే కమిటీ ఈ నిబంధనల రూపకల్పన బాధ్యతలను చేపట్టింది. ఈ నిబంధనలను ఖరారు చేయడానికి ముందే- ప్రదర్శనలు, ప్రజాభిప్రాయ సేకరణల ద్వారా రాష్ట్రాల లీగల్ మెట్రాలజీ విభాగాలు, ప్రాంతీయ రిఫరెన్సు ప్రామాణిక ప్రయోగశాలలు (ఆర్‌ఆర్‌ఎస్‌ఎల్), తయారీదారులు, వినియోగదారు సంస్థలు సహా సంబంధిత సంస్థలన్నింటినీ సంప్రదించారు.

ఈ నియమాల అమలు ద్వారా బోర్డులో భాగమైన సంస్థలన్నింటికీ గణనీయమైన ప్రయోజనాలున్నాయి. సాధారణ పౌరుల విషయంలో- రాడార్ ఆధారిత వేగ అంచనా పరికరాలకు ధృవీకరణ తప్పనిసరి చేయడం ద్వారా వేగ పరిమితులను కచ్చితంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. తద్వారా అన్యాయంగా జరిమానాల విధింపు తగ్గడంతోపాటు రహదారి భద్రత విశేషంగా మెరుగుపడుతుంది. శాస్త్రీయంగా, చట్టబద్ధంగా ధ్రువీకరణ పొందిన సాధనాలే వేగాన్ని అంచనా వేస్తాయి కాబట్టి ప్రజలు మరింత నమ్మకంగా వాహనాలను నడపవచ్చు.

పరిశ్రమలకు, అందునా రాడార్ ఆధారిత వేగ అంచనా పరికరాల తయారీ పరిశ్రమలకు ఈ కొత్త నిబంధనలు ఓఐఎంఎల్ ఆర్ 91 వంటి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా స్పష్టమైన సాంకేతిక, నియంత్రణ నియమావళిని అందిస్తాయి. ఇది దేశీయ ఆవిష్కరణలను ప్రోత్సహించడం మాత్రమే కాదు.. నాణ్యతలోనూ పనితీరులోనూ స్థిరత్వాన్ని పెంచడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్లలో భారతీయ తయారీదారుల ఎగుమతి పోటీతత్వాన్ని పెంచుతుంది.

ధ్రువీకరణ పొందిన పరికరాలను ప్రవేశపెట్టడం వల్ల చట్టాన్ని అమలు చేసే సంస్థల పనితీరులో సమర్థత, వాటి విశ్వసనీయత మెరుగవుతాయి. ఈ పరికరాల వల్ల విశ్వసనీయమైన, కచ్చితమైన అమలు సాధ్యమవుతుంది. ప్రజల విశ్వాసాన్ని కొనసాగించడానికి, వేగ నిబంధనల ఆమోదయోగ్యతను మెరుగుపరచడానికి ఇది కీలకమైనది. ధృవీకృత, ప్రామాణిక కొలతలు గల పరికరాల లభ్యత అధికారులు నమ్మకంగా, కచ్చితత్వంతో వ్యవహరించడానికి వీలు కల్పిస్తుంది.

ట్రాఫిక్ నిర్వహణలో డేటా ఆధారిత నిర్వహణ దిశగా జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమం ఒక కీలకమైన ముందడుగు. ఇది రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించడంలో సహాయపడుతుంది, రహదారులపై క్రమశిక్షణను పెంచుతుంది. మరోవైపు రోడ్డు ప్రమాదాలు, వాహనాల మరమ్మతులు, మౌలిక సదుపాయాలకు నష్టం వంటి వివిధ సామాజిక, ఆర్థిక వ్యయాలను తగ్గించడం ద్వారా సుస్థిర/ దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. మొత్తంమీద, ఈ నియమాలు దేశంలో సురక్షితమైన, అధునాతన సాంకేతిక రవాణా వ్యవస్థను నెలకొల్పడానికి ఉపయోగపడతాయి.

రాడార్ పరికరాలు డాప్లర్ రాడార్ వంటి సాంకేతికతల ద్వారా పనిచేస్తాయి. ఇవి వాహన వేగాన్ని అత్యంత కచ్చితత్వంతో కొలుస్తాయి. వివరణాత్మకమైన సాంకేతిక, భద్రతాపరమైన నిర్దేశాలను ఈ నియమాలు పేర్కొంటాయి. ప్రామాణిక కొలతల్లో కచ్చితత్వం ఉండేలా చూస్తాయి, వివిధ పర్యావరణ పరిస్థితుల్లో స్థిరంగా పనిచేయగలవు, టాంపరింగ్ నుంచి రక్షణ కల్పిస్తాయి. ఈ చర్యలు సాంకేతిక విశ్వసనీయత, చట్టపరమైన జవాబుదారీతనాన్ని పెంపొందిస్తాయి.

లీగల్ మెట్రాలజీ మౌలిక సదుపాయాల ఆధునికీకరణ దిశగా భారత్ చేపడుతున్న సంస్కరణల్లో ఇదొ ముఖ్యమైన ముందడుగు. ఈ వేగ అంచనా సాధనాలు అత్యంత శాస్త్రీయంగా, చట్టబద్ధంగా ధ్రువీకరణ పొందినవిగా ఉండేలా ఈ నిబంధనలు వీలు కల్పిస్తాయి.

# బర్రెలను ఢీకొట్టి.. పట్టాలు తప్పిన గూడ్సు రైలు

తిరుపతి ఏప్రిల్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తిరుపతి జిల్లాలోని బాలాయిపల్లి మండలం జయంపు సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. శనివారం తెల్లవారుజామున గూడూరు వైపు వెళ్తున్న గూడ్సు రైలుకు జయంపు సమీపంలో ట్రాక్‌పై బర్రెలు అడ్డంగా వచ్చాయి. దీంతో రైలు వాటిని ఢీకొట్టింది. అనంతరం పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో కొన్ని బర్రెలు మృతిచెందాయి. పట్టాలు తప్పడంతో గంటన్నరపాటు రైలు అక్కడే నిలిచిపోయింది. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రైలు బోగీని మళ్లీ పట్టాలపైకి చేర్చడంతో తిరిగి బయలుదేరింది.

# ప్రముఖ నటుడు షైన్ టామ్ చాకో అరెస్ట్

కేరళ, మలయాళ ప్రముఖ నటుడు షైన్ టామ్ చాకోని కేరళ పోలీసులు అరెస్ట్ చేశారు. మాదకద్రవ్యాల వినియోగం, కుట్ర కింద అతడిపై కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాలు, మానసిక ప్రభావాలను కలిగించే పదార్థాలు చట్టంలోని 27, 29 సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో తదుపరి చట్టపరమైన చర్యలతో పాటు త్వరలో ఆయనకు వైద్య పరీక్ష నిర్వహించనున్నట్టు పోలీసులు తెలిపారు. కేరళలోని ఎర్నాకుళం నార్త్ పోలీసులు ఎన్‌డీపీఎస్ చట్టం కింద నటుడి అరెస్టును అధికారికంగా నమోదు చేశారు.

అయితే, చాకోపై మోపిన అభియోగాలు బెయిలబుల్ అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కొచ్చి నగర పోలీసులు సమన్లు జారీ చేసిన తర్వాత చాకో శనివారం ఉదయం డ్రగ్స్ రైడ్ విషయంలో విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ఈ వారం ప్రారంభంలో జిల్లా యాంటీ-నార్కోటిక్ స్పెషల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (డాన్సాఫ్) నిర్వహించిన నార్కోటిక్స్ రైడ్ సందర్భంగా హోటల్ నుంచి పారిపోయాడని ఆరోపిస్తూ నటుడిని అధికారులు ప్రశ్నించారు. బుధవారం రాత్రి పోలీసులు వచ్చారని గ్రహించిన చాకో తన హోటల్ గది మూడో అంతస్తు కిటికీ నుంచి రెండో అంతస్తు టెర్రస్ పైకి దూకినట్లు ఆరోపణలున్నాయి.

అక్కడి నుంచి ఆయన స్విమ్మింగ్ పూల్‌లోకి దూకి మెట్ల గుండా పారిపోయినట్లు సమాచారం. ఇక, విచారణ సమయంలో తలుపు వద్ద పోలీసు అధికారులు ఉన్నారని తాను గ్రహించలేదని, వారు తనపై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్న దుండగులు అని భావించానని, దీంతో తాను తప్పించుకున్నానని చాకో చెప్పినట్లు తెలుస్తోంది. కాగా, దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆయన కాల్ డేటా రికార్డులు, సందేశాల హిస్టరీని సేకరించినట్లు సమాచారం. ఎర్నాకులం సెంట్రల్ అసిస్టెంట్ కమిషనర్ సి జయకుమార్, నార్కోటిక్ సెల్ అసిస్టెంట్ కమిషనర్ కేఏ అబ్దుల్ సలాం నేతృత్వంలోని బృందం చాకోను విచారించింది.

# సిద్ధిపేటలో హరీశ్ రావు కంటతడి..



సిద్ధిపేట , ఏప్రిల్ 19:తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకుని మాజీ మంత్రి హరీష్ రావు భావోద్వేగానికి గురయ్యారు. తండ్రి చనిపోయాడని తన తల్లి కష్టపడి చదివిస్తుందన్న ఓ చిన్నారి కథ విని స్టేజి పైనే కంటతడి పెట్టుకుని చిన్నారిని ఓదార్చారు.

సిద్ధిపేట మెట్రో గార్డెన్‌లో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సమక్షంలో ఓ విద్యార్థిని తన చదువు కోసం పడుతున్న పాట్లను స్టేజ్ పై వివరించింది..తమ చదువు కోసం పేరెంట్స్ పడుతున్న కష్టాలను గుర్తించి, తాము తమ చదువు కోసం తపిస్తున్న పేరెంట్స్‌ను ఇబ్బంది పెడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది.

తండ్రిని కోల్పోయిన తనకు చదువు కోసం తల్లి పడుతున్న కష్టాన్ని వివరిస్తూ, ఆ విద్యార్థిని కంటతడి పెట్టుకుంది. ఆ విద్యార్థిని వేదన విని హరీష్‌రావు కంటతడి పెట్టారు. ఆ విద్యార్థిని దగ్గరకు తీసుకుని హరీష్‌రావు ఓదార్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలు క్రమశిక్షణగా ఉండాలని, పేరెంట్స్‌ను ఇబ్బంది పెట్టొద్దని.. చక్కగా చదువుకోవాలని కోరారు. డిసిప్లిన్ ముఖ్యమని ఈ విషయాన్ని ఎన్నడూ మరువద్దన్నారు. టీచర్లను గౌరవించాలని కోరారు. ఈ విషయంపై తనకు ప్రామిస్ చేయాలని హరీశ్ రావు కోరారు.




# రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి



గద్వాల,ఏప్రిల్ 19: గద్వాల జిల్లాలో గత అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఇటిక్యాల మండలంలోని 44వ జాతీయ రహదారిపై ప్రియదర్శి హోటల్ వద్ద కారు అదుపుతప్పి పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ నుంచి నంద్యాలకు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

ధర్మారెడ్డి అనే వ్యక్తి కుటుంబీకులతో కలిసి ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు నంద్యాలకు వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఆరుగురు ఉన్నారు. ఆరుగురిలో నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం కాకనూరు గ్రామానికి చెందిన భార్యాభర్తలు పుల్లారెడ్డి, లక్ష్మిసుబ్బమ్మ దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మిగతా క్షతగాత్రులను హైవే అంబులెన్స్, 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మిగతా నలుగురు పరిస్థితి సైతం విషమంగా ఉన్నట్లు సమాచారం.

# వీకే ఓసిని ప్రైవేటీకరణ చేస్తే పోరాటం తప్పదు : కాపు కృష్ణ

ఖమ్మం, ఏప్రిల్ 18: కొత్తగూడెం ఏరియా పరిధిలోని వీకే ఓసీని ప్రైవేట్ కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా గతంలో జీకే ఓసిలో పనిచేసిన సింగరేణి ఉద్యోగులతో, సింగరేణి మిషనరీతో నడిపిన విధంగానే వీకే ఓసీని కూడా సింగరేణి ఉద్యోగులతో నడిపించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసానా వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య అన్నారు.

ఈ మేరకు శనివారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజుకు వినతి పత్రం అందించారు. ఏరియా జీఎం ద్వారా తమ అభ్యర్థనను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు తెలుపాలని కోరారు.

ఈ సందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన మాట మేరకు జీకే ఓసీలో పనిచేసిన అన్ని డిజిగ్నేషన్ల వారిని వీకే ఓసికి తీసుకురావాలని కోరినట్లు తెలిపారు.

# భూ భారతి చట్టం అవగాహన సదస్సులో కాంగ్రెస్ నేతల అలకలు



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19:జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం, ధరూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి గద్వాలకు హెలికాప్టర్ లో ఉదయం 9:30 నిమిషాలకు చేరుకున్న మంత్రికి, ఎంపీకి స్వాగతం పలికారు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, గద్వాల నియోజకవర్గ ఇన్చార్జ్ సరితా తిరుపతయ్య.

అనంతరం గద్వాల నుంచి రోడ్డు మార్గాన ధరూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సుకు బయలుదేరి వెళ్లారు. అయితే సభా వేదికపైకి మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ను, గద్వాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సరిత తిరుపతయ్యను ఆహ్వానించకపోవడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ను వేదికపైకి ఆహ్వానించకపోవడంతో అసహనంతో ఆయన వెనుతిరిగి వెళ్లారు.

ఇదే సందర్భంలో సరితా తిరుపతయ్యను కూడా వేదికపైకి ఆహ్వానించకపోవడంతో ఎంపీ మల్లు రవితో సరిత తిరుపతయ్య వర్గీయులు వాగ్వివాదానికి దిగారు. గద్వాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్నటువంటి సరితా తిరుపతయ్యను వేదిక పైకి ఆహ్వానించక పోవడంతో ఆమె వర్గీయులు వేదికపైకి ఆహ్వానించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంలో పోలీసు యంత్రాంగం కలగజేసుకొని ఎలాంటి గొడవలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశారు.

# ముంబయిలో వేవ్స్‌పై సమీక్ష సమావేశానికి కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి శ్రీ ఎల్. మురుగన్ అధ్యక్షత.. సదస్సు వేదిక వద్ద సన్నాహాల పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:ప్రపంచ దృశ్య, శ్రవణ వినోద సదస్సు (వేవ్స్)–2025కు సంబంధించి ముంబయిలో నేడు జరిగిన సమీక్ష సమావేశానికి కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి శ్రీ ఎల్. మురుగన్ అధ్యక్షత వహించారు. జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ సమీక్ష సమావేశం నిర్వహించగా.. ఈ కార్యక్రమానికి సంబంధించి కేంద్రం, మహారాష్ట్ర ప్రభుత్వాల నోడల్ అధికారులు పాల్గొన్నారు. వేవ్స్‌కు ప్రధాన ప్రాతిపదికలైన సమాచార ప్రసారం– టీవీ కార్యక్రమాలు, ఏవీసీజీ– ఎక్స్ఆర్, డిజిటల్ మీడియా– ఆవిష్కరణ, సినిమాలు అనే అంశాల్లో పురోగతిపై ఈ సమావేశంలో చర్చించారు. వేవ్స్ బజార్, వేవెక్స్, భారత్ పెవిలియన్, క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజి తోపాటు వివిధ ఇతర కార్యక్రమాల కింద చేపట్టిన పనుల వివరాలను చర్చించారు. ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై చర్చించారు. వివిధ విభాగాలకు చెందిన నోడల్ అధికారులు సన్నాహాల పురోగతి గురించి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సదస్సు వేదిక వద్ద కార్యక్రమ ఏర్పాట్లను కూడా శ్రీ ఎల్. మురుగన్ పరిశీలించారు.

మీడియా, వినోద రంగాల్లో కీలకమైన కార్యక్రమం తొలి ప్రపంచ దృశ్య, శ్రవణ వినోద సదస్సు (వేవ్స్)ను ముంబయిలో మే 1 నుంచి 4 వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించనుంది. మీరు సంబంధిత రంగంలో నిపుణులైనా, పెట్టుబడిదారులైనా, సృజనకారులైనా, ఆవిష్కర్తలైనా... అనుసంధానం, భాగస్వామ్యం, ఆవిష్కరణలతో మీడియా, వినోద రంగంలో ప్రతిభను చాటుకునేందుకు అత్యున్నత అంతర్జాతీయ వేదికగా ఈ సదస్సు నిలుస్తుంది.

భారతీయ సృజన శక్తిని వేవ్స్ విస్తృతంగా చాటబోతోంది. కంటెంట్ సృజన, మేథో సంపత్తి, సాంకేతిక ఆవిష్కరణల నిలయంగా దేశ స్థానాన్ని మరింత సుస్థిరం చేయనున్నది.

సమాచార ప్రసారం, ముద్రణ మాధ్యమాలు, టీవీ, రేడియో, సినిమా, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, సంగీతం, ప్రకటనలు, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా వేదికలు, ఉత్పాదక కృత్రిమ మేధ, అగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (వీఆర్), ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఎక్స్ఆర్) వంటి పరిశ్రమలు, రంగాలపై దృష్టి సారించారు.

# తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామిలను అమలు చేయాలి

-ఏప్రిల్ 21 సికింద్రబాద్ సీతాఫల్ మండి ఉఊఓఅ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమకారులు ప్లీనరి



హైదరాబాద్ ఏప్రిల్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21 సికింద్రబాద్ సీతాఫల్ మండి ఉఊఓఅ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమకారులు ప్లీనరితెలంగాణ ఉద్యమకారులు ప్లీనరిని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డిలు టే తెలిపారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మిడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామిలను అమలు చేయాలని, (250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు) ఒక కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, తెలంగాణ సాంస్కృతిక విభాగంలో కళాకారులకి 1000 ఉద్యోగాలు కల్పించాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సంక్షేమ పథకాలలో 20 శాతం కేటాయించాలని, విద్యార్థి ఉద్యమకారులకి ఉద్యోగాలలో 5 శాతం కేటాయించాలని, మార్వాడీల ఆధిపత్యాన్ని తగ్గించాలని, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, తెలంగాణ సినిమా, విద్యా పాలసీలను ప్రకటించా లని, (సీమాంధ్ర ఆధిపత్యాన్ని తగ్గించడానికి) పై తెలిపిన అన్ని హామీలు జూన్ 2 తారీకు లోపు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి అధ్యక్షతన ఈ ప్రెస్ మీట్ ముఖ్య ఉద్దేశం....నేటి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వీరస్వామి, గగన్ కుమార్, జ్యోతి రెడ్డి, జానకిరెడ్డి, మల్లూరు అనిల్, కొంతం యాదిరెడ్డి, ఇంద్ర కుమార్, జగన్ యాదవ్, పుట్నాల కృష్ణ, నరేంద్ర గౌడ్, రాంబాబు, ఆర్కే భూపాల్, కిరణ్ కుమార్, శ్యామల, శివ్ కుమార్ నేత, చంద్రశేఖర్, జగన్, మాణిక్యం, విజయ్ కుమార్, మహమ్మద్ గౌస్, మోహన్ చారి, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, సురేందర్, లక్ష్మణ్, సికిందర్, శ్రీనివాస్ మరియు శ్రీధర్ పాల్గొన్నారు




# పండుగలా రజతోత్సవ వేడుకలు.. చీమలదండులా కదలి రావాలి : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

మెదక్, ఏప్రిల్ 19:వరంగల్‌లోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల రజతోత్సవ బహిరంగ సభను చీమల దండులా తరలి వొచ్చి విజయవంతం చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇవాళ దుబ్బాక నియోజకవర్గంలోని రాయపోల్‌లోని జీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల కేసీఆర్ పాలన స్వర్ణయుగమన్నారు. అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లోనే హామీలను తుంగలో తొక్కి ఆరు గ్యారెంటీలను విస్మరించిందన్నారు. 25 ఏండ్ల బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు పండుగలా నిర్వహించుకుందామని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఉద్యమాల గడ్డ, బీఆర్ఎస్ అడ్డా దుబ్బాక నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో బహిరంగ సభకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించతలపెట్టిన రజతోత్సవ వేడుకలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుండెల్లో రైళ్లు పరుగెత్తే విధంగా నిర్వహించబోతున్నామన్నారు. ఊరూవాడల నుంచి ఉప్పెనలా గులాబీ దండు కదిలివొచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేంకటేశ్వర శర్మ, తాజా మాజీ జెడ్పీటీసీ యాదగిరి, మాజీ కో ఆప్షన్ పర్వేజ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెంకట్ గౌడ్. మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకట్ బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి, జిల్లా నాయకులు ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మే 1 నుంచి ఉపగ్రహ ఆధారిత టోలింగ్ వ్యవస్థ ప్రారంభంపై స్పష్టత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:ప్రస్తుతమున్న ఫాస్టాగ్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థ స్థానంలో ఈ ఏడాది మే 1 నుంచి ఉపగ్రహ ఆధారిత టోలింగ్ వ్యవస్థ ప్రారంభమ వుతుందని కొన్ని మీడియా సంస్థలు నివేదించాయి.

మే 1 నుంచి దేశవ్యాప్తంగా ఉపగ్రహ ఆధారిత టోలింగ్ అమలుకు సంబంధించి రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ గానీ; భారత జాతీయ రహదారుల ఆధీకృత సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) గానీ అలాంటి నిర్ణయమేదీ తీసుకోలేదని స్పష్టం చేయడం ఈ ప్రకటన ఉద్దేశం.

టోల్ ప్లాజాల ద్వారా వాహనాల రాకపోకలు సజావుగా, అవరోధం లేకుండా సాగడానికీ; ప్రయాణ సమయాన్ని తగ్గించడానికీ 'ఏఎన్‌పీఆర్–ఫాస్టాగ్ ఆధారిత అవరోధ రహిత టోలింగ్ వ్యవస్థ'ను ఎంపిక చేసిన టోల్ ప్లాజాలలో అమలు చేస్తారు.

సంఖ్యలను చదవడం ద్వారా వాహనాల నంబర్ ప్లేట్‌లను గుర్తించే 'స్వయంచాలకంగా నంబర్ ప్లేట్ గుర్తింపు' (ఏఎన్‌పీఆర్) సాంకేతికతను, రేడియో ఫ్రీక్వెన్సీని గుర్తించడం (ఆర్ఎఫ్ఐడీ) ద్వారా టోల్‌ను మినహాయించే ప్రస్తుత 'ఫాస్టాగ్ వ్యవస్థ'ను ఈ అధునాతన టోలింగ్ వ్యవస్థ కలుపుతుంది. ఇందులో అత్యుత్తమ ఏఎన్‌పీఆర్ కెమెరాలు, ఫాస్టాగ్ రీడర్ల ద్వారా గుర్తింపును బట్టి వాహనాలపై టోల్ విధిస్తారు. వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. నిబంధనలు పాటించని పక్షంలో, వాటిని ఉల్లంఘించిన వారికి ఇ–నోటీసులు పంపుతారు. దీన్ని చెల్లించకపోతే ఫాస్టాగ్‌ను నిలిపివేయడంతోపాటు ఇతర 'వాహన్' సంబంధిత జరిమానాలు విధించవచ్చు.

ఎంపిక చేసిన టోల్ ప్లాజాలలో ఏర్పాటు చేయనున్న 'ఏఎన్‌పీఆర్–ఫాస్టాగ్ ఆధారిత అవరోధ రహిత టోలింగ్ వ్యవస్థ' అమలు కోసం ఎన్‌హెచ్ఏఐ బిడ్లను ఆహ్వానించింది. ఈ వ్యవస్థ పనితీరు, సామర్థ్యం, వినియోగదారుల స్పందనను బట్టి దేశవ్యాప్తంగా దీని అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకుంటారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి : పాపట్ల నరహరి

నల్గొండ, ఏప్రిల్ 19: ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట పట్టణం నుంచి వెయ్యి మందికి పైగా తరలిరావాలన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. కేసీఆర్ యాదగిరిగుట్ట లక్ష్మీ నరసియాస్వామివారి ఆలయాన్ని దేశంలోనే గర్వపడే విధంగా అద్భుతంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. రాబోయే కాలంలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

యాదగిరిగుట్టను ఇంత అద్భుతంగా తీర్చిదిద్దిన కేసీఆర్‌కు బాసటగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు సయ్యద్బాబా, ఆరే శ్రీదర్ గౌడ్, అంకం నర్సింహ్మా, దేవపూజ అశోక్, గడ్డం చంద్రం, చిత్తర్ల బాలయ్య, గుండ్లపల్లి వెంకటేశ్ గౌడ్, షేక్ దావూద్, పేరబోయిన సత్యనారాయణ, కాటేకార్ పవన్, బండి వాసు, బాబా, గ్యాదపాక క్రాంతి, కంసాని స్వామి, భక్త కన్నప్ప, ఎస్కే నజీర్, గడ్డంమీది రాజాలు, బుడిగే సత్తయ్య, బుచ్చాల ఎల్లస్వామి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 60 పైగా దేశాల నుంచి లక్షమంది నమోదుతో ప్రపంచవ్యాప్త ఉద్యమంగా రూపుదాలుస్తున్న క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్) కింద అత్యంత ప్రాధాన్యతా చొరవగా ప్రారంభించిన క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ (సిఐసి) సీజన్ 1 ఈ ఏడాది మే 1 నుంచి నుండి 4 వరకు ముంబయిలోని జియో వరల్డ్ సెంటర్ లో అద్భుతమైన గ్రాండ్ ఫినాలేకు సిద్ధమవుతోంది. మొత్తం 32 ఛాలెంజ్‌లకూ నమోదు ప్రక్రియ అధికారికంగా ముగియడంతో, సిఐసి ఒక ముఖ్యమైన ఘట్టాన్ని పూర్తి చేసింది. 1,100 మందికి పైగా అంతర్జాతీయ భాగస్వాములతో సహా దాదాపు లక్ష మంది నమోదు చేసుకున్నారు. 60 కి పైగా దేశాల నుంచి ఎంట్రీలతో ఈ వినూత్న చొరవ ప్రపంచ స్థాయిలో ఆసక్తిని, విస్తృతిని ప్రతిబింబిస్తోంది. విశిష్టమైన ప్రతిభావంతుల సమూహం నుంచి ఎంపికైన 750 మంది ఫైనలిస్టులకు, వేవ్స్ లో భాగంగా నిర్వహించనున్న సృజనాత్మక వేదిక (క్రియేటోస్ఫియర్) లో తమ సృజనాత్మక నైపుణ్యాలను, ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని ఇవ్వనున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ఈ వేదికలో యానిమేషన్, కామిక్స్, ఏఐ, ఎక్స్ఆర్ , గేమింగ్, సంగీతం ఇతర సృజనాత్మక రంగాలలోని ఆవిష్కరణలు ప్రాధాన్యత పొందనున్నాయి. ఈ పోటీల విజేతలకు ప్రతిష్టాత్మక వేవ్స్ క్రియేటర్ అవార్డులను రెండో రోజు గ్రాండ్ రెడ్ కార్పెట్ కార్యక్రమంలో ప్రదానం చేస్తారు.

వేవ్స్ లో లోని సృజనాత్మక వేదిక ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉంటుంది. ఇందులో 43 మంది అంతర్జాతీయ ఫైనలిస్టులు తమ ప్రతిభా ప్రదర్శనతో ఈ సృజనాత్మకోత్సవానికి నిజమైన అంతర్జాతీయ కోణాన్ని అందించనున్నారు. అర్జెంటీనా, నేపాల్, జర్మనీ, బెర్ముడా (బీఓటీ), యునైటెడ్ స్టేట్స్, గ్రీస్, ఇండోనేషియా, యునైటెడ్ కింగ్డమ్, కెనడా, ఇటలీ, లావోస్, థాయ్లాండ్, తజికిస్థాన్, ఈజిప్ట్, శ్రీలంక, రష్యా, మాల్దీవులు, మలేషియా, జపాన్ సహా 20 దేశాలకు ఈ ఫైనలిస్టులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. శ్రీలంక, నేపాల్, తజికిస్థాన్ నుంచి చెరో ఆరుగురు, ఇండోనేషియా, మాల్దీవుల నుంచి ఐదుగురు చొప్పున, మారిషస్ నుంచి నలుగురు ఫైనలిస్టులుగా నిలిచారు. అమెరికాకు ఇద్దరు ఫైనలిస్టులు ప్రాతినిధ్యం వహిస్తుండగా, రష్యా, కెనడా, అర్జెంటీనా, లావోస్, మలేషియా, బెర్ముడా, ఈజిప్ట్, థాయ్ లాండ్ , బ్రిటన్ ఒక్కొక్క ఫైనలిస్టును కలిగి ఉన్నాయి. ఈ వైవిధ్యమైన అంతర్జాతీయ ఉనికి క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ పట్ల ప్రపంచ ఆకర్షణను, పెరుగుతున్న విస్తృతిని చాటుతోంది.

భారతదేశంలో ఈ పోటీల్లో మొత్తం 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఉత్సాహవంతుల భాగస్వామ్యం ఈ కార్యక్రమం జాతీయ ప్రాధాన్యతను తెలియ చేస్తోంది. తూర్పున అస్సాం, మేఘాలయ నుంచి పశ్చిమాన గుజరాత్ వరకు, ఉత్తరాన హిమాచల్ ప్రదేశ్ నుంచి దక్షిణాన కేరళ వరకు దేశవ్యాప్తంగా ఉన్న పోటీదారుల జాబితా గణనీయమైన ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది.

యువశక్తిని ఘనంగా చాటుతూ, క్రియేట్ ఇన్ ఇండియా పోటీలు ప్రధానంగా 20 ఏళ్ల వయసులోని యువ సృష్టికర్తల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. కళాశాల విద్యార్థులు, కెరీర్ ప్రారంభంలో ఉన్న నిపుణులు, కౌమార దశలో ఉన్న ఆవిష్కర్తలతో ఉత్సాహభరితమైన వాతావరణాన్ని ఇవి ప్రతిబింబిస్తున్నాయి. కనీస వయసు 12 ఏళ్ల కనీస వయసు ఫైనలిస్ట్ మొదలుకొని గరిష్ఠంగా 66 ఏళ్ల వయోజన ఫైనలిస్ట్ వరకూ కూడిన ఈ కార్యక్రమం వయస్సును అధిగమించి సృజనాత్మకతకు వేదికగా నిలుస్తోంది.

లక్ష్యం వరంగా, భాగస్వామ్యపరంగా వైవిధ్యాన్ని కలిగివున్న క్రియేట్ ఇన్ ఇండియా కార్యక్రమం క్షేత్రస్థాయి ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. "ఇన్నొవేట్ టు ఎడ్యుకేట్" ఛాలెంజ్ ద్వారా విద్యను అందుబాటులోకి తేవడం నుంచి న "మేక్ ద వరల్డ్ వేర్ ఖాదీ" ద్వారా భారతదేశ వస్త్ర వారసత్వాన్ని పునర్జీవింప చేయడం వరకు, ఈ పోటీలు సంప్రదాయాన్ని, సాంకేతికతను కలపడం ద్వారా విశేషమైన పరిధిని కలిగి ఉన్నాయి. "ఇండియా: ఎ బర్డ్' ఐ వ్యూ" అనే కార్యక్రమం, డ్రోన్ సాంకేతికత ద్వారా చలనచిత్రకారులు, డ్రోన్ మహిళలు తీర్చిదిద్దిన అద్భుతమైన దృశ్యాలతో, భారతదేశ స్ఫూర్తిని ఆకాశ దృక్కోణం నుంచి అందంగా చిత్రీకరిస్తుంది. ఈ ప్రాజెక్ట్ కథనశైలికీ, సమాజ సాధికారతకూ ఓ ఉదాహరణగా నిలుస్తోంది.

వేవ్స్ ఉత్సాహం శిఖర స్థాయికి చేరుతున్న తరుణంలో, "క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్" భారతదేశ సృజనాత్మక ఆశయాలకు ప్రతీకగా మారింది. ఇది కొత్త ప్రతిభకు ద్వారాలను తెరవడమే కాకుండా, ప్రపంచ మీడియా, వినోద రంగాల్లో పెరుగుతున్న భారత్ నాయకత్వ సామర్థ్యాన్ని మరింతగా బలపరుస్తోంది.

భారత్ తో పాటు అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యంతో "క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్" ఒక విలక్షణ గ్లోబల్ వేదికగా ఆవిర్భవించింది. ఇది ప్రాంతాలకతీతంగా, తరాలకతీతంగా ప్రతిభావంతుల గళాలను సాధికారంగా మార్చుతూ, " వేవ్స్ ప్రతి ఇంటికీ, ప్రతి హృదయానికీ చేరాలి" అన్న ప్రధాని దార్శనికతను సంతరించుకుంది.

# సుక్మాలోని బడేశెట్టి పంచాయతీలో 11 మంది నక్సలైట్లు లొంగిపోవటంతో ఆ పంచాయతీ పూర్తిగా నక్సలైట్ల రహితంగా మారిందన్న అమిత్ షా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:మోదీ ప్రభుత్వ లొంగుబాటు విధానంలో భాగంగా నక్సలైట్లు వీలైనంత త్వరగా ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా విజ్ఞప్తి చేశారు.

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో వివిధ ఆపరేషన్లలో ఆధునిక ఆయుధాలు, పేలుడు పదార్థాలతో 22 మంది నక్సలైట్ నేతల్ని కోబ్రా కమాండోలు, ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేసినట్లు కేంద్ర హోం మంత్రి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. సుక్మాలోని బడేశెట్టి పంచాయతీలో 11 మంది నక్సలైట్లు కూడా లొంగిపోయారని, దీనితో ఈ పంచాయతీ పూర్తిగా వామపక్ష తీవ్రవాద రహితంగా మారిందన్నారు.

అజ్ఞాతంలో ఉన్న నక్సలైట్లు వీలైనంత త్వరగా ఆయుధాలు విడిచిపెట్టి– మోదీ ప్రభుత్వ లొంగుబాటు విధానంలో భాగంగా జనజీవన స్రవంతిలోకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2026 మార్చి 31 నాటికి దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తం చేయాలని కృతనిశ్చయంతో ఉన్నట్లు పునరుద్ఘాటించారు.

సుక్మాలో మరో 22 మంది నక్సలైట్లు కూడా లొంగిపోయారని, దీంతో లొంగిపోయిన నక్సలైట్ల సంఖ్య 33కు చేరిందని ఆయన తెలిపారు. నక్సల్ ముక్త భారత్ దిశగా ఈ విజయం సాధించిన భద్రతాదళాల సిబ్బందిని, ఛత్తీస్‌గఢ్ పోలీసులను అభినందించారు.

# వంద శాతం పన్ను బకాయిలు వసూలు చేయాలి : డీపీఓ వెంకయ్య




నల్గొండ, ఏప్రిల్ 19:ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో వంద శాతం పన్ను బకాయిలను వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి కొండ వెంకయ్య ఆదేశించారు.

శనివారం మండలంలోని అయిటిపాముల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.

గ్రామాల్లో బోర్లు, పైపులైన్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు అవరమైతే రైతుల నుంచి బోర్లను అద్దెకు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎండాకాలం పూర్తి అయ్యేంత వరకు చలివేంద్రాన్ని కొనసాగించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీఓ చింతమల చలపతి, పంచాయతీ కార్యదర్శి అనిల్ ఉన్నారు.

# ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



హైదరాబాద్, ఏప్రిల్ 19: ప్రజలకు సరిపడా తాగునీటిని సరఫరా చేసిన తర్వాతనే నల్లాలకు బిగించిన మోటార్లను తొలగించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో స్థానికులు తాగునీటి సరఫరా ఇబ్బందులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు.

ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కృష్ణారావు ఇవాళ జలమండలి అధికారులతో కలిసి కాలనీలో ఇంటింటికి తిరుగుతూ నీటి సరఫరా తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాగునీటికి ఇబ్బందులు ఉండేవని, ఇప్పుడు మళ్లీ సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పదేళ్ల కాలంలో ఏనాడూ నీటి కొరత రాలేదని.. ప్రజలకు ప్రతీరోజు నీటిని అందించామని తెలిపారు. నేడు అధికారులు ఎందుకు నీటిని సరఫరా చేయలేకపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. కలుషిత నీటి సమస్యలు పెరిగాయని, లో ప్రెషర్‌తో నీటి సరఫరా వల్ల వినియోగదారులు మోటార్లు బిగించాల్సి వస్తుందని, నేడు మోటార్లను తొలగిస్తూ అక్రమంగా కేసులు పెడుతూ ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు.

పేద ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు..

వాణిజ్య అవసరాల కోసం మోటార్లను పెడితే తొలగించాలన్నారు.. కానీ తాగునీటి కోసం మోటార్లు పెట్టిన పేద ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను కోరారు. గత 10 ఏళ్ల కాలంలో మెరుగైన తాగునీటి సరఫరా కోసం వాటర్ ట్యాంకర్‌ను నిర్మించి, పైప్‌లైన్ వ్యవస్థను పునరుద్ధరించడం జరిగింది అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల చెరువులు ఎండిపోయాయని తద్వారా నీటి సమస్యలు పెరిగాయి అన్నారు.

గతంలో నీటిని పొదుపుగా వాడుకుంటూ అందరికీ సమృద్ధిగా నీటిని సరఫరా చేశామన్నారు. ప్రభుత్వం ఏనాడు సమీక్ష నిర్వహించడం లేదని, పరిపాలన లోపం వల్లే నగరంలో నీటి సమస్యలు ఉత్పన్నవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని? తాగునీటి కోసం జలమండలి కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

గతంలో నీటి కోసం బిందెలతో యుద్ధాలు జరిగేవని.. నేడు అదే పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం బాధ్యత తీసుకొని ప్రజలందరికీ తాగునీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, పలువురు నాయకులు, జలమండలి జీఎం ప్రభాకర్ రావు, మేనేజర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి షెడ్ల నిర్మాణాలు.. కూల్చివేసిన హైడ్రా



హైదరాబాద్, ఏప్రిల్ 19:పభుత్వ స్థలంలో అక్రమంగా వెలసిన నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపించింది. హైదరాబాద్ కొండాపూర్‌లోని వసంత సిటీ సమీపంలో ఉన్న సర్వే నంబర్ 79 లో 39 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని వసంత కృష్ణ ప్రసాద్ తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేసినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. తన ముగ్గురు అనుచరుల సాయంతో దాదాపు రూ.2వేల కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేసి నాలుగు భాగాలుగా విభజించి పలు షెడ్లు, కార్యాలయాలు, గెస్ట్ హౌస్‌లు నిర్మించినట్లు పేర్కొన్నారు. ఇలా తప్పుడు పత్రాలతో గతంలో అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టడంతో హైడ్రా అధికారులు చర్యలకు ఉపక్రమించారు.

మూడు నెలల ముందు అందిన ఫిర్యాదు

వసంత కృష్ణ ప్రసాద్ తన అనుచరులతో కలిసి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారు. అయితే ఆ సమయంలో అతనికి సహకరించిన అనుచరులతో ఇటీవల విబేధాలు తలెత్తాయి. దీంతో కృష్ణప్రసాద్‌కు దూరంగా ఉంటున్న వారు.. మూడు నెలల క్రితం హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైడ్రా బృందం తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నట్లుగా నిర్ధారించారు. ఈ క్రమంలోనే శనివారం చర్యలకు దిగారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన భారీ షెడ్లు, కార్యాలయాలు, గెస్ట్ హౌస్‌లు, ప్రహారీ గోడలను జేసీబీ సహాయంతో కూల్చివేశారు. అనంతరం ఆ స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నట్లుగా హైడ్రా అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు.

# ఈస్టర్ సందర్భంగా దేశ ప్రజలకు ఉపరాష్ట్రపతి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:ఈ ఈస్టర్ ఆదివారం నాడు, భారతదేశం అంతటా ఉన్న పౌరులందరికీ నేను శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను, ఈ పవిత్ర సందర్భాన్ని జరుపుకుంటున్న మన క్రైస్తవ సమాజాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈస్టర్ యేసుక్రీస్తు పునరుత్థానం ద్వారా ఆశ మరియు పునరుద్ధరణను సూచిస్తుంది. కరుణ, క్షమ మరియు సేవ యొక్క ఆయన కాలాతీత బోధనలు సామరస్యపూర్వక సమాజాన్ని నిర్మించడానికి మనల్ని నడిపిస్తాయి.

ఈ పవిత్ర దినం మనందరికీ బలహీనుల సంక్షేమం పట్ల మరియు బేషరతు ప్రేమ యొక్క క్రీస్తు సందేశాన్ని రూపొందించడంలో మన నిబద్ధతను పునరుద్ధరించడానికి స్ఫూర్తినిస్తుంది. మన దేశంలోని ఇళు మరియు సమాజాలలో శాంతి మరియు పునరుద్ధరణ నిండి ఉండనివ్వండి.

# రౌడీ షీటర్ హత్య కుట్రను భగ్నం చేసిన లంగర్ హౌస్ పోలీసులు.. ఐదుగురు అరెస్టు




హైదరాబాద్, ఏప్రిల్ 19:వ్యాపారంలో ఆర్థిక లావాదేవీలు, పాత కక్షలతో ఓ రౌడీ షీటర్‌ను హత్య చేయాలని వేసిన ప్లాన్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి లంగర్‌హౌస్ పోలీసులు భగ్నం చేశారు. రౌడీ షీటర్ హత్యకు ప్రయత్నించిన ఐదుగురిని అరెస్టు చేసి, వారి దగ్గరి నుంచి రెండు రివాల్వర్లు, ఒక కారు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మెహిదీపట్నంలోని దక్షిణ పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయంలో అదనపు డీసీపీ ఇక్బాల్ సిద్ధికీ వివరాలను వెల్లడించారు.

నార్సింగికి చెందిన రౌడీ షీటర్ మహమ్మద్ అష్రాఫ్ అలియాస్ అషు, అతని సోదరుడు ఇబ్రహీంతో కలిసి సెటిల్‌మెంట్లు చేస్తుంటారు. వీళ్లు లంగర్‌హౌస్, నానల్ నగర్ ఖాదర్ బాగ్, మెహిదీపట్నానికి చెందిన సయ్యద్ అఫ్రోజ్(37 ), మహమ్మద్ షా అవైస్(29), మహమ్మద్ అర్బాజ్ ఖాన్,(22), సయ్యద్ ఫిర్దోస్ (34)తో లకిసి భూ దందాలు చేశారు. అయితే కొంతకాలం కిందట వీరి మధ్య ఆర్థిక లావాదేవీల్లో తేడాలు వచ్చాయి.

గోల్కొండ రౌడీ షీటర్ మహమ్మద్ పైల్వాన్, అతని మిత్రుడు అబును అషు 2020 జూన్‌లో దారుణంగా హత్య చేశాడు. దీంతో అష్రాఫ్‌పై అబు సోదరుడు సయ్యద్ ఇంతియాజ్ అలీ(45) పగ పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే అఫ్రోజ్, అవైస్, అర్బాజ్ ఖాన్, ఫిర్దోస్‌తో కలిసి అషును హత్య చేసేందుకు కుట్ర పన్నాడు. వీరందరూ కలిసి జాబేర్, జమీల్ అలియాస్ జమ్మూల వద్ద రెండు దేశీ పిస్తోళ్లను కొనుగోలు చేశారు. అయితే రౌడీ షీటర్ అష్రాఫ్‌ను చంపడానికి పలువురు పథకం పన్నినట్లు లంగర్‌హౌస్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ ఆదేశాలతో లంగర్‌హౌస్ పోలీసులు రంగంలోకి దిగిఈ ముఠాను పట్టుకున్నారు. వీరికి పిస్తోళ్లు అమ్మిన జాబేర్, జమీల్ పరారీలో ఉన్నారు.

# స్నేహ మధురిమను పంచుదాం

## - ప్రముఖ సాహితీవేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు బడుగు శ్రీరాములు




చౌటుప్పల్ ఏప్రిల్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్) చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ప్రిన్సిపల్ కే. సరోజనమ్మ అధ్యక్షతన ఒత్తిడి, వైఫల్యాలను, జీవిత సవాళ్లను ఎదుర్కొనేల విద్యార్థినిలను సిద్ధపరచడం కొరకు'' చెలిమి"కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు బడుగు శ్రీరాములు పాల్గొని ప్రసంగించారు. చెలిమి అంటే స్నేహమని, స్నేహమాధుర్యాన్ని తోటి విద్యార్థులకు పంచడం ద్వారా మానసిక ప్రశాంతతను కలిగించ వచ్చునని అన్నారు. విద్యార్థినిలు అవరోధాలు కలిగినప్పుడు ధైర్యంతో ఎదుర్కోవాలని ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా జీవించాలని ప్రతిరోజును, ప్రతిక్షణం ను గొప్పగా ఉపయోగపడే విధంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. మనసులో విరుద్ధ ఆలోచనలు చేరకుండా ప్రతినిత్యం యోగా చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ విశిష్ట అతిథిగా విచ్చేసిన పాలకుర్తి శివయ్య గౌడ్ స్వారక ఫౌండేషన్ చైర్మన్ పాలకొల్లు మురళి గౌడ్ మాట్లాడుతూ గురువుల ఎడల పూజ్య భావము, మరియు సమయ పాలన క్రమశిక్షణను అలవర్చుకొని ఈ దశలోని ఒక లక్ష్యమును ఏర్పాటు చేసుకొని లక్ష సాధనకై కృషి చేయాలని అన్నారు. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రిన్సిపాల్ కే సరోజనమ్మ మాట్లాడుతూ విద్యార్థులు నిరాశ నిస్పృహలకు గురికాకుండా వినయ విజ్ఞానాలను వినమ్రతను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు వారి స్పందనను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏం స్వాతి, బి స్వాతి, ఆర్ నాగలక్ష్మి ఉషారాణి పద్మజ మొదలగు టీచర్లు పాల్గొన్నారు

# ఏప్రిల్ 21న పౌర సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగే కార్యక్రమంలో ప్రధాని

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:17వ పౌర సేవల దినోత్సవం సందర్భంగా, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఏప్రిల్ 21న ఉదయం 11 గంటలకు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో పౌర సేవకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ప్రజా పరిపాలనలో అత్యుత్తమ ప్రతిభకు ప్రధానమంత్రి అవార్డులను కూడా ఆయన ప్రదానం చేస్తారు.

భారతదేశం అంతటా పౌర సేవకులు పౌరుల సంక్షేమానికి అంకితభావంతో ఉండాలని, ప్రజా సేవకు కట్టుబడి ఉండాలని మరియు వారి పనిలో అత్యుత్తమ ప్రతిభ కోసం కృషి చేయాలని ప్రధానమంత్రి ఎల్లప్పుడూ ప్రోత్సహించారు. ఈ సంవత్సరం, జిల్లాల సమగ్ర అభివృద్ధి, ఆకాంక్షాత్మక బ్లాక్‌ల కార్యక్రమం మరియు పౌర సేవకులకు ఆవిష్కరణ విభాగాలలో ప్రధానమంత్రి 16 అవార్డులను ప్రదానం చేస్తారు. దీని ద్వారా సాధారణ పౌరుల సంక్షేమం కోసం చేసిన కృషికి వారు గుర్తింపు పొందుతారు.

# తిరుపతి గోశాల ఘటనలపై నలుగురు సభ్యులతో కమిటీ : టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



తిరుపతి, ఏప్రిల్ 19: తిరుపతిలోని టీటీడీ గోశాల ఘటనలపై నలుగురు సభ్యులతో కమిటీ వేయనున్నట్టు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. శనివారం గోరక్షక్ దళ్ వ్యవస్థాపకుడు కోటి శ్రీధర్, గోరక్షక్ దళ్ తెలంగాణ అధ్యక్షుడు కాలు సింగ్‌తో కలిసి గోశాలను సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడారు.

గోశాల ఘటనలపై నలుగురు సభ్యులతో కమిటీ వేస్తాం. గోశాలలో ఏం జరుగుతుందో కమిటీ తేలుస్తుందని స్పష్టం చేశారు. వైసీపీ చేసిన తప్పులను తమపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గోశాల ఘటనలతో తప్పు చేసినవారు ఎవరైనా తప్పించుకోలేరని పేర్కొన్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. వైసీపీ హయాంలో గోవుల గడ్డి డబ్బు కూడా తినేశారని, ఆవులను ఒంగోలు తరలించి కమీషన్లకు అమ్మేశారని చైర్మన్ ఆరోపించారు.

గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డి అక్రమాలు అన్నీ ఇన్నీ కావని, అవినీతి బాగోతం బయటపడుతుందనే రికార్డులు ఎత్తుకెళ్లారని విమర్శించారు. మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై చర్యలుంటాయని అన్నారు. నాడు బీజేపీ నేత సుబ్రమణ్యస్వామికి గోశాలలో అన్యాయాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. టీటీడీ అంటే ఒంటికాలిపై లేచే సుబ్రమణ్యస్వామి నిజాలు తెలుసుకోవాలని సూచించారు.

# మహారాష్ట్రలోని అహల్యానగర్ నుండి అమెరికాలోని న్యూయార్క్‌కు 14 టన్నుల భారతీయ దానిమ్మపండ్లు ఎగుమతి చేయబడ్డాయి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:సుదూర మార్కెట్లకు భారతీయ దానిమ్మపండ్లను పరిచయం చేసే చారిత్రాత్మక చొరవలో భాగంగా, విలువైన భారతీయ భగవా రకం దానిమ్మపండు యొక్క మైలురాయి వాణిజ్య సముద్ర రవాణా న్యూయార్క్‌కు విజయవంతంగా చేరుకుంది, ఇది భారతదేశ తాజా పండ్ల ఎగుమతులకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిసుంది. తాజా పండ్ల యొక్క ప్రీమియం నాణ్యతకు అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్‌తో, ఈ రవాణా రాక పోటీతత్వ జూ మార్కెట్‌లో భారతీయ దానిమ్మపండ్లు ప్రాధాన్యత ఎంపికగా మారే సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. సాంప్రదాయకంగా విమాన సరుకును ప్రాథమిక రవాణా మార్గంగా చూసే దానిమ్మ సీజన్, ఇటీవలి వారాల్లో ఖర్చు-సమర్థవంతమైన మరియు స్థిరమైన సముద్ర సరుకు రవాణా విధానాన్ని స్వీకరించడానికి గేర్‌లను మార్చింది.

2023 సీజన్‌లో దానిమ్మ పండ్లకు అమెరికా భారతదేశానికి మార్కెట్ యాక్సెస్ మంజూరు చేసిన తర్వాత, వ్యవసాయ మరియు ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ యొక్క యానిమల్ అండ్ ప్లాంట్ హెల్త్ ఇన్స్పెక్షన్ సర్వీస్ , నేషనల్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ మరియు నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ పోంగ్రానేట్, సోలాపూర్ సహకారంతో అమెరికాకు దానిమ్మ పండ్లను విమానంలో ప్రయోగాత్మకంగా రవాణా చేసింది.

# కథువాలో మౌలిక సదుపాయాల పుష్‌ను ప్రారంభించిన డాక్టర్ జితేంద్ర సింగ్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:జమ్మూ కాశ్మీర్‌లో పట్టణ మౌలిక సదుపాయాలకు గణనీయమైన ప్రోత్సాహకంగా, సైన్స్ అండ్ టెక్నాలజీ; ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) మరియు ఖఓా, అణుశక్తి శాఖ, అంతరిక్ష శాఖ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు మరియు పెన్షన్ల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మరియు ముఖ్యమంత్రి శ్రీ ఒమర్ అబ్దుల్లా ఈరోజు సంయుక్తంగా కథువా పట్టణంలో మొట్టమొదటి మున్సిపల్ పార్కింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు, ఇది నిద్రాణమైన పట్టణం నుండి ఆధునిక పట్టణ కేంద్రంగా ఈ ప్రాంతం పరివర్తన చెందడంలో ఒక మైలురాయిని సూచిస్తుంది.

మండుతున్న ఎండలో కిక్కిరిసిన జనసమూహాన్ని ఉద్దేశించి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగిస్తూ, కథువా యొక్క వేగవంతమైన పట్టణ పరిణామానికి చిహ్నంగా ఈ ప్రారంభోత్సవాన్ని అభివర్ణించారు, ఒకప్పుడు వ్యక్తిగత వాహనాలతో పరిచయం లేని పట్టణం ఇప్పుడు నిర్మాణాత్మక కార్ పార్కింగ్ పరిష్కారాలను ఎలా కోరుతుందో నొక్కి చెప్పారు. "ఒకప్పుడు మొత్తం నగరంలో మూడు కార్లు మాత్రమే కనిపించేవి - ఒక్కొక్కటి డిసి, ఎస్పీ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు చెందినవి" అని ఆయన గుర్తు చేసుకున్నారు. "ఈ రోజు, ప్రైవేట్ వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల మేము పూర్తి స్థాయి పార్కింగ్ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నాము. ఇది ఒకప్పుడు నిర్లక్ష్యం చేయబడిన ఈ పట్టణం యొక్క ఆకాంక్షాత్మక పెరుగుదలను ప్రతిబింబిస్తుంది."

ముఖ్యమంత్రి శ్రీ ఒమర్ అబ్దుల్లా ఢిల్లీలో తన ముఖ్యమైన నిబద్ధతలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, ఆయన ఉనికిని డాక్టర్ జితేంద్ర సింగ్ కేంద్ర-రాష్ట్ర సహకారానికి చిహ్నంగా ప్రశంసించారు. ''ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికత ప్రకారం జమ్మూ ఒ కాశ్మీర్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్రం మరియు కేంద్రం యొక్క ఉమ్మడి నిబద్ధతను ఆయన ఇక్కడ ప్రదర్శించారు" అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

గత దశాబ్దంలో కథువా ప్రకృతి దృశ్యాన్ని మార్చిన అనేక పరివర్తనాత్మక ప్రాజెక్టులలో కొత్త పార్కింగ్ సౌకర్యం ఒకటి అని మంత్రి హైలైట్ చేశారు. వందే భారత్ రైళ్లను నడపడం నుండి కథువా రైల్వే స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడం, నియోజకవర్గంలో మూడు వైద్య కళాశాలలను స్థాపించడం, బయోటెక్ పార్క్‌ను ప్రారంభించడం మరియు ఇంజనీరింగ్ మరియు హోమియోపతి కళాశాలను నిర్మించడం వరకు, ఈ ప్రాంతం ప్రజా మౌలిక సదుపాయాలలో సమూల మార్పును చూసింది.

ఐదు గంటల్లో ఢిల్లీకి నేరుగా ప్రయాణించడానికి వీలు కల్పించే ఎక్స్‌ప్రెస్ కారిడార్ వంటి కనెక్టివిటీ ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి చలనశీలత మరియు ఆర్థిక అవకాశాలను మరింత పెంచుతాయని డాక్టర్ జితేంద్ర సింగ్ నొక్కిచెప్పారు. "అలా జరిగినప్పుడు, చిత్రం ఎంత నాటకీయంగా మారిందో మీరు గ్రహిస్తారు" అని ఆయన అన్నారు.

మౌలిక సదుపాయాలకు మించి, అక్రమ మైనింగ్ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగం వంటి సామాజిక సవాళ్లను డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రస్తావించారు, వీటిని ఇప్పుడు గట్టిగా పరిష్కరిస్తున్నారని ఆయన అన్నారు. "కతువా పేరు ఇకపై ఈ సమస్యలతో ముడిపడి ఉండకూడదు. దీనిని ఒక మోడల్ పట్టణానికి ఉదాహరణగా మారుద్దాం" అని ఆయన కోరారు, మాదకద్రవ్యాల మహమ్మారి నుండి యువతను రక్షించడానికి పౌర సమాజం, పరిపాలన మరియు తల్లిదండ్రులను కలుపుకుని ఐక్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేడియాన్-గాండ్యాల్ వద్ద వంతెన, జమ్మూ ఒ కాశ్మీర్ ప్రవేశద్వారం వద్ద మహారాజా గులాబ్ సింగ్ యొక్క గొప్ప విగ్రహం మరియు ఃఅఅఎ మద్దతుతో పెద్ద స్టేడియం ఏర్పాటు వంటి పూర్తయిన మైలురాయి ప్రాజెక్టులు కూడా హైలైట్ చేయబడ్డాయి. బిర్లా పార్క్ వంటి సౌకర్యాలను అభివృద్ధి చేయడంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత పాత్రను డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తించారు, దీనిని ఆయన ముఖ్యమంత్రిని ఉదయం నడక సమయంలో సందర్శించమని ఆహ్వానించారు.

ఈ ప్రాంత అభివృద్ధిని జరుపుకుంటూ, పౌర బాధ్యత మరియు భవిష్యత్తు ప్రణాళిక ద్వారా దానిని నిలబెట్టుకోవడం యొక్క ప్రాముఖ్యతను కేంద్ర మంత్రి పునరుద్ఘాటించారు. "మన యువత వ్యసనానికి గురైతే, కార్లు ఎవరు నడుపుతారు లేదా వందే భారత్ రైలులో కూర్చుంటారు? వారి తల్లిదండ్రులకు ఎవరు సేవ చేస్తారు లేదా ఈ సౌకర్యాల నుండి ప్రయోజనం పొందుతారు?" అని ఆయన అడిగారు.

# ఇంధనశక్తి, వాణిజ్య, రక్షణ రంగాల్లో సహకారం విస్తరణపై దృష్టి

## -సౌదీయువరాజుతో చర్చల అనంతరం పలు ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఇంధన శక్తి, వాణిజ్యం, రక్షణ సహా పలు కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారం విస్తరణపై దృష్టితో ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే మంగళవారం (22) నుంచి రెండు రోజుల పాటు సౌదీ అరేబియాలో పర్యటించనున్నారు. ప్రధాని మోడీ, సౌదీ యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్‌తోచర్చల అనంతరం ఉభయ పక్షాలు పలు ఒప్పందాలపై సంతకాలు చేయనున్నాయి. రెండు దేశాల మధ్య ఇప్పటికే బలంగా ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం వృద్ధికి ఈ పర్యటన అవకాశం కల్పిస్తుందని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మి శ్రి మీడియా సమావేశంలో తెలియజేశారు

# సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్‌ఓఆర్ చట్టం 2025-అద్వైత్ కుమార్ సింగ్,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్



మహబూబాబాద్, ఏప్రిల్ 19:(నేటినిజం ప్రతినిధి): ":రైతులు,ప్రతి ఒక్కరూ భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి.పకడ్బందీగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25 అవగాహన సదస్సు శనివారం జిల్లాలోని చిన్న గూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామం రైతువేదికలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేశ్, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్‌ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి సేవలు అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2025, ప్రవేశపెట్టిందని ప్రజల సౌకర్యార్థం అనేక మార్పులు చేర్పులు చిన్నచిన్న పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యను గుర్తించి సంబంధిత తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, కలెక్టర్, కమిషనర్ తదితర స్థాయిల్లో సమయానుకూలంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టంపై ప్రతి ఒక రైతు వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. గ్రామంలోని రైతులు కృష్ణారెడ్డి, వెంకన్న, కమలాకర్ తదితరులు చట్టంలోని కొన్ని కొన్ని విషయాల పై వివరాలు కోరగా కలెక్టర్, అదనపు కలెక్టర్ వారి సందేహాలకు సమాధానాలు, పరిష్కార మార్గాల పై వివరించారు.అనంతరం చిన్న గూడూరు మండల కేంద్రం, పర్వతగిరి గ్రామం సోమ్లా తండాలోని సహకార శాఖ ఆధ్వర్యంలో నడిచే దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని టార్పాలిన్స్, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని, మాయిశ్చర్ వచ్చే విధంగా చూసుకుని ఎఫ్.సి.ఐ నామ్స్ ప్రభుత్వ సూచనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతుల వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే సంబంధిత రైతుకు డబ్బులు పడే విధంగా సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి గణేష్, డీఎస్‌ఓ ప్రేమ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిని కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండా.. గులాబీ జెండా : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వరంగల్, ఏప్రిల్ 19:ప్రజలకు అండగా గులాబీ జెండా ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకొంటుందని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు భారీగా జన సమీకరణలో భాగంగా శనివారం కేటి దొడ్డి మండలం పా గుంట గ్రామం వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ప్రతి గ్రామం నుంచి గులాబీ జాతరకు దండుగా కదలి రావాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ముందు ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆం పాటుపడ్డారని వివరించారు. రాష్ట్ర ఏర్పాటు కోసం పదవులను సైతం లెక్కచేయక చావు దాక వెళ్లి తెలంగాణను సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు.

కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని లక్ష్యంతో అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిఈపారు. 25 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించేందుకు సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ విలువ బీఆర్ఎస్ అవసరం ప్రస్తుతం ప్రజలకు తెలిసి వచ్చిందన్నారు.

# 'నిరుపేదలకు రేషన్ కార్డులు వచ్చేలా వెరిఫికేషన్ చేయండి'

హైదరాబాద్, ఏప్రిల్ 19:నిరుపేదలకు రేషన్ కార్డులు వచ్చే విధంగా వెరిఫికేషన్ చేయాలని బాలానగర్ డిప్యూటీ తహసీల్దార్ శృతికి ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

ఇవాళ డివిజన్ పరిధిలోని అస్మాత్ పేట అంజయ్య నగర్ కమ్యూనిటీ హాల్‌లో రేషన్ కార్డ్ వెరిఫికేషన్ కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్ శృతి హాజరయ్యారు.

ఈ సందర్భంగా రేషన్ కార్డుల వెరిఫికేషన్ విషయమై కార్పొరేటర్ డిప్యూటీ తహసీల్దార్‌తో చర్చించారు. అనంతరం కార్పొరేటర్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డుల వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు తప్పనిసరిగా కార్డులు అందే విధంగా వెరిఫికేషన్ చేయాలని డిప్యూటీ తహసీల్దార్‌కు సూచించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

